## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్, నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 5 సంచిక 38

వార్షిక చందా 500/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

**17 సెప్టెంబర్ 2020, 28 మొహర్రం 1442, హి.ఖ 17 తబూక్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدْخِلُهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا (النساء:58)

" విశ్వసించిన వారికి, సత్కృతులు చేయువారికి మేము తప్పక పంట కాలువలతో కళ కళలాడు స్వర్గముల లోనికి ప్రవేశము కలిగింతుము. వారు వాటిలోనే ఎల్లప్పుడు ఉందురు.

(నిసా: 58)

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసుల్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?. నమ్మకము లేకుండానే మీరు మీ మనోవాంచల ఉద్రేకతల నుండి నిలువగలరా?, నమ్మకము లేకుండానే మీరు మనశ్శాంతిని పొందగలరా?, నమ్మకము లేకుండానే మీలో స్వచ్ఛమైన మార్పును మీరు సృష్టించుకోగలరా?, నమ్మకము లేకుండానే మీరు నిజమైన ఆనందమును పొందగలరా?........అందుకే నమ్మకము లేకుండానే మీరు అంధాకారమైన జీవితము నుండి బయటకు రాలేరని, అదే విధముగా పరిశుద్ధ ఆత్మ మీకు లభించదనే విషయమును జ్ఞప్తియందుంచుకొనుము. నమ్మకమును కల్గిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే దేవున్ని వీక్షించెదరు. అనుమానాలు, అపోహాలను వీడిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే పాపముల నుండి విముక్తి పొందెదరు. తదుపరి పాపముల నుండి మీరు విముక్తి పొందుటకై మీలో నమ్మకమనే సంపదను పొందిన మీరు కూడ అదృష్టవంతులు. పాపము, నమ్మకము రెండు ఏకము కాలేవు. అత్యంత విషముగల పామును చూస్తూనే అది ఉన్నటువంటి పుట్టలో మీరు చేయి పెట్టగలరా?, అగ్ని గోళంతో నిండిన రాళ్ళ వర్షం కురుస్తున్న చోట లేదా పిడుగులు పడుచున్న చోట లేదా రక్తంను చిందించూ సింహం వేటాడు ప్రదేశములో లేదా మానవ సంతానాన్ని నాశనం చేయు ప్లేగ్ వ్యాధి వంటి అంటువ్యాధులు ప్రభలు ప్రదేశములో నీవు నిలువగలవా?. ఒకవేళ నీకు ఆ పాముపై, పిడుగుపై, ప్లేగ్ వ్యాధిపై, సింహంపై ఉన్నట్లుగా దేవునిపై నమ్మకమే ఉన్నచో వాటికి భిన్నముగా నడుచుకుంటూ, దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శిస్తూ మీరు అతని శిక్షకు గురి కావడం అనేది జరుగదు. లేదా స్వచ్ఛత, అభిమానంలో మీరు అతనితో అనుబంధమును తెంచుకోలేరు.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు. అందుకు గల కారణం నేటికి మీరు పాపములను వీడలేదు, మీరు వేయవలసిన ముందడుగు ఇంత వరకు వేయలేదు, మీరు భయపడవలసిన విధముగా భయపడడం లేదు. కావున మీరే ఒకసారి ఆలోచించండి, ఒక పుట్టలో పాము ఉన్నదని తెలిసిన వ్యక్తి ఆ పుట్టలో ఏనాడైన తన చేయిని పెట్టగలడా?, తాను ఆరాగించే భోజనంలో విషం ఉన్నదని తెలిసిన వ్యక్తి ఏనాడైన ఆ భోజనంను భుజించగలడా?, ఒక గుహలో సింహము ఉన్నదని తెలసి కూడ ఒక వ్యక్తి అజాగ్రతగా, అవివేకిగా ఏ విధముగా ఆ గుహ వైపు అడుగులు వేయగలడు?. అలాంటప్పుడు మీ కన్నులు, మీ చెవులు, మీ చేతులు, మీ పాదములు ఎందుకని పాపములు చేయుచున్నవి. ఒకవేళ మీకు దేవునిపై, మంచి చెడులపై నమ్మకమే ఉన్నచో, నమ్మకముపై పాపము ఏనాడు ఆధిక్యతను సాధించదు. మిమ్ములను కాల్చి, బూడిదగా మార్చి, మీ స్వరూపానే నాశనం చేయు అగ్నిని చూస్తూనే స్వయముగా మిమ్ములను మీరే ఆ అగ్నికి ఎందుకు ఆహుతులను చేసుకొందురు?. నమ్మకపు గోడలు ఆకాశము నంటుకొని ఉన్నాయి. షైతాన్ వాటిని అదిరోహించలేదు. అందుకే పరుశుద్ధింపబడిన వారందరు నమ్మకముతోనే పరుశుద్ధింపబడినారు. నమ్మకము దు:ఖమును భరించూ శక్తినిచ్చును. అంతేగాకా ఒక చక్రవర్తిని కూడ పీఠము నుండి దించివేసి అతనికి సాధారణ జీవితమును నొసంగును. నమ్మకము ప్రతి కష్టమునకు సులువు మార్గమును చూపును. నమ్మకము దేవున్ని చూపును. ఇతర పాప విమోచన మార్గములన్నియు అసత్యమైనవి. సమ్మతం కాని ధాన ధర్మములన్నియు వ్యర్థమైనవి. ప్రతి పరిశుద్ధత నమ్మకమనే మార్గము ద్వారనే లభించును. పాపముల నుండి కాపాడునది, దేవున్ని ప్రసన్నతను చేయునది, దేవ దూతలతో స్వచ్ఛతలో, అనుబంధములో ముందడుగు వేయున్నట్లు చేయునది కేవలం నమ్మకము ఒక్కటే. నమ్మకమనే సాధనమును ప్రవేశపెట్టని ప్రతి ధర్మము అసత్యమైనదే. స్వచ్ఛమైన విధానాల ద్వారా దేవున్ని ప్రసన్నత చేయించలేని ప్రతి ధర్మము నిరాధారమైనది. పురాతన గాథలు కాకుండా మరేమియు లేని ప్రతి ధర్మము మృత ధర్మమే. గతంలో దేవుడు ఏ విధముగా యున్నాడో నేడు కూడ అలాగే యున్నాడు. అతని శక్తులు గతంలో ఏ విధముగా యుండెనో నేడు అదే విధముగా గలవు. గతంలో నిదర్శనాలు చూపినట్లుగా నేడు అతడు నిదర్శనాలను చూపగలడు. అలాంటప్పుడు మరి నీవెందుకు కేవలం గాథలతోనే సంతృప్తి చెందుచున్నావు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

1) ప్రతి ఒక్కరు తుచ్ఛమైన స్వలాభము కొరకొక పార్శ్వమును అవలంభించుచున్నారు. అందుకే ఈ ధర్మ పార్శ్వము ఖాళీగా యున్నది. ప్రతి శత్రువు దాడి చేయుటకు ప్రయత్నిస్తున్నాడు.

2) ధర్మ పరిస్థితి దిగజారి పోవుచున్నది. మీరు నీశనమగు జగత్తులో మునిగి యున్నారు. ఓ ముస్లింలారా! ఇదేనా ముస్లింల చిహ్నము.

3) మీ దృష్టిలో ప్రపంచ భవనము చాలా దృఢమైనదా? లేదా పూర్వమున్నవారి మరణ ఆలోచన మీహృదయాలలో నుండి దూరమైనదా?.

4) అశ్రద్ధ వహించు మనుజులారా! మరణ సమయం ఆసన్నమైనది. దీనిని గూర్చి చింతించుము. అందమైన ప్రియురాళ్లతో మధ్యపానము సేవించు కాలమెంత వరకు సాగును.

5) ఓ జ్ఞానవంతుడా! తన నైజమును ప్రపంచ బందిగా చేయకుము. లేనిచో మరణ సమయం ఆసన్నమైనచో చాలా కఠినముతో కూడిన కష్టములు ఎదురవ్వును.

6) శాశ్వత ఆనందమును రక్షకుడైనా అల్లాహ్ నుండి పొందుటకు, నాశనము గాని సౌందర్య ప్రియున్ని వీడి మరెవరికి నీ హృదయాన్ని సమర్పించెదవు.

7) అతని మార్గమును అనుసరించువాడు బుద్ధిమంతుడు. ఈ సుందర ప్రియుని ప్రేమలో మునిగిన వాడు తెలివైనవాడు.

8) అతని ప్రేమ గల పావన పాత్ర అమృతము. దానిని త్రాగిన వాడు ఎన్నడు మరణించడు.

9) ఓ సోదరుడా! ఈ తుచ్ఛమైన జగత్తును ప్రేమించకుము. దీని ప్రతి బిందువులో విషము నిండి యున్నది.

10) నీకు వీలున్నంత వరకు ధనము, ప్రాణముతో ధర్మము కొరకు పోరాడుము. అట్లు చేసినచో అల్లాహ్ వైపు నుండి అహ్లాదకరమైన బహుమతి పొందవచ్చును.

11) నీ ధర్మములో గల కాంతిని తమ కర్మల ద్వారా నిరూపించుము. యూసుఫ్‌కు మనసిచ్చినప్పుడు అతని జన్మభూమి అయిన కన్అన్ దారి ననుసరించుము.

12) ఈ ధర్మము సర్వ ధర్మముల వారికి కేంద్రముగా నుండెను. శాపగ్రస్తుడైన షైతాన్ నుండి ఇదొక జగత్తును స్వతంత్రమును కల్గించిన దినమును జ్ఞప్తియందున్నవి.

13) జ్ఞానకాంతితో అది జగత్తును సువార్తనమును వ్యాపింప జేసి యుండెను. గౌరవమర్యాదల మూలానా అది ఆకాశమును అదిరోహించి యుండెను.

14) ప్రతి మూర్ఖుడు గురుత్వము గల ధర్మమును అబద్దీకరించు కాలమిప్పుడు దాపరించినది.

15) లక్షల మంది తెలివి తేటలు లేనివారు ధర్మమును వీడిరి. అక్షల మంది మూర్ఖులు మోసగాళ్ళకు దాసులైరి.

16) ధర్మ సంబంధములో ముస్లింలు ధైర్యము, అభిమానమును అవలంభించుటకు సహకరించనందులకే వారికి ఈ అవమానము , పరాభవము కలిగెను.

17) ముస్తఫా ధర్మమును ఒక జగత్తు తిరస్కరించినను, గర్భములో నున్న ఒక శిశువుచలినంతగా కూడ వారు అభిమానంలో చలించరు.

18) ప్రతి క్షణం వారు ఈ తుచ్ఛమైన జగత్తులో మునియుందురు. వారి ధనము స్త్రీలు, కుమారుల కొరకు ఖర్చు చేయుచుందురు.

19) పాపము సిగ్గు మాలిన సమావేశాలకు వీరు అధ్యక్షులుగా యుందురు. పావత్ముల సమాజంలో వారు రత్నముల వలే మెరియుచుందురు.

20) మధ్యపాన రసికులు కాని వారు, మార్గదర్శన మెరుగని వారు ధర్మమును అపహాస్యము చేయుచూ మధ్యపాన రసికుల సహవాసమును అవలంభింతురు.

21) ముందు వారిని ప్రేమించువాడు, ఆ జాతి హృదయమునందు సన్మిత్రుల విశ్వాసమును చూడనప్పుడు వారితో విముఖుడయ్యెను.

22) వారి భోగ భాగ్యముల కాలమైతే గడిచిపోయెను. వారి కర్మల దౌర్భాగ్యము నేడు ఈ దినములను తెచ్చెను.

23) పూర్వము కల్గిన పురోగతి ధర్మ రక్షణ మార్గము నవలంభించి నందుకు కల్గియుండెను. ఎప్పుడు కల్గినను నిశ్చయముగా ఈ మార్గమును అవలంభించినప్పుడే కల్గును.

24) ఓ అల్లాహ్ నీ సహాయ సమయము ఎప్పుడు వచ్చును. మేము మరల ఆ శుభ దినములు, సంవత్సరములు ఎప్పుడు చూసెదము.

25) అహ్మద్ ధర్మమును గూర్చి, ధర్మ విరోధుల పెరుగుదుల, ధర్మ సహాయకుల కొరత, ఈ రెండు నా ప్రాణమును హరించుచున్నవి.

26) ఓ అల్లాహ్ ! త్వరగా రమ్ము! నీ సహాయ వర్షమును మాపై కురిపించుము. లేనిచో ఓ నా ప్రభువా! ఈ అగ్నిమయ ప్రాంతము నుండి నన్ను ఎత్తుకొని వెళ్ళుము.

27) ఓ అల్లాహ్ ఆకాశము నుండి అనుగ్రహ కాంతిని వెదజల్లి, ప్రకాశవంతమైన సంకేతములను ప్రదర్శించి, దుర్మార్గుల కన్నులను కూడ ప్రకాశింప జేయుము.

28) నాకు నీవు ఈ హృదయార్ధత స్థితిలో సత్యమును ప్రసాదించితివి. ఇప్పుడు నన్ను నీవు అనుత్తర్ణుడిని చేయుదువని ఈ స్థితిలో మరణమిత్తువని నేనమ్మిను.

29) సన్మార్గుల వ్యవహారము ఎప్పటికి అసంపూర్తిగా యుండదు, సన్మార్గుల వెంట అల్లాహ్ సహాయము గోప్యముగా నుండును.

(ఫతహ్ ఇస్లాం, ఫార్సి పద్యానికి అనువాదం)

**ముహమ్మద్ సల్లంపై అవతరించిన శాసనము శాశ్వతమైనది**

“అల్లాహ్ ఆజ్ఞలు, వివేకములు రెండు రకాలలో గలవు. కొన్ని శాశ్వతమైనవి, అవి సదా వుండును. కొన్ని సాధారణ, కొంత కాలము వరకు అవతరించును. వాస్తవానికి వీటిలో కొంత స్థిరత్వ స్వభావము వుండును. కనుక అవి అవతరించవలసిన అవసరముండును. ఉదాహరణకు ప్రయాణములో ప్రార్ధన. ఉపవాసము గురించి ఆదేశములు. స్త్రీ బయటికి వెళ్ళినప్పుడు ముసుగు ధరించి వెళ్ళను. కాని ఇంట్లో ముసుగు ధరించి తిరగవలసిన అవసరముండదు. ఇదే విధముగా బైబిల్ పాత, క్రొత్త నిబంధన ఆదేశములు పరిమిత కాలమునకు, ఆ కాలపు అవసరాలకు చెందినవి. ఆంహజ్రత్ సల్లం పరిచయం చేసిన గ్రంధము శాశ్వత, సదా కాలమునకు చెందిన శాసనము. అందుకే ఇందులో ప్రస్తావించబడిన విషయములు సంపూర్ణ, పరిపూర్ణమైనవి. పవిత్ర ఖుర్ఆన్ శాశ్వత చట్టము. శాశ్వతమైన సదా చట్టములు కానందున పవిత్ర ఖుర్ఆన్ రాకున్నను బైబిల్ పాత, క్రొత్త నిబంధన రద్దు చేయబడేవి.” (అల్ హకమ్ 30 ఏప్రిల్ 1903)

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించినచో మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును.**

అల్లాహ్ తాలా ఎవరినైన ప్రేమించ దలుచుకున్నచో అందుకు ఆ వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించాలని ఒక నిబంధనను ఏర్పాటు చేశాడు. కావున నా అనుభవం తెల్పునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించుతూ, వారిని అభిమానించినచో ఫలితముగా అట్టి మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును. (11వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

గత రెండు జుమా ప్రసంగాల ముందు అనుచరుల ప్రస్తావనలో హజ్రత్ సాఅద్ బిన్ అబీ వఖాస్ రజి గారి ప్రస్తావన కొనసాగుచుండెను. ఈ రోజు కూడ వారిని గూర్చియే మరి కొంత మేరకు ప్రస్తావించడం జరుగుతుంది. ఖాదిసియాను జయించిన తరువాత ఇస్లామీయ సైన్యం బాబిల్‌ను జయించింది. ప్రస్తుత ఇరాక్ దేశంలోని ప్రముఖ నగరం పేరు బాబిల్. హారూత్ మరియు మారూత్‌ల ప్రస్తవనలో ఖుర్‌ఆన్ మజీద్ కూడ ఈ నగరంను గూర్చి ప్రస్తావించింది. నేడు కూఫా ఉన్నచోటనే ఆ నగరం ఉండేది.

మొత్తానికి హజ్రత్ సఅద్ రజి హజ్రత్ ఉమర్ రజికు వివరణా త్మకమైన నివేదికను పంపిస్తూ ఇంకా ముందుకు వెళ్ళుటకు అనుమతి నివ్వాలని కోరారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అందిన విజయాలకు సంతోషించుము. విజయం సాధించిన రాజ్యాలలో పాలన వ్యవస్థను చక్కదిద్దుము అని సమాధానం పంపారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడినప్పుడు వారు హజ్రత్ సఅద్ రజిను మరల కూఫాకు గవర్నర్‌గా నియమించారు. అలా వారు మూడు సంవత్సరాల వరకు ఆ పదవిలో కొనసాగారు.

అమీరే ముఆవియా ఒక సందర్భములో హజ్రత్ సఅద్‌ను “అబూ తురాబ్‌ను అనగా హజ్రత్ అలీని తప్పు పట్టకుండా నిన్ను వారి ఏ విశిష్ట అడ్డుకొంటుంది?, వారిని నీవు ఎందుకు తప్పు పట్టడం లేదు?” అని ప్రశ్నించగా, అందుకు హజ్రత్ సఅద్ “ ఆс హజ్రత్ సల్లల్లహు అలైహి వసల్లం హజ్రత్ అలీని గూర్చి తెల్పినటు వంటి ఆ మూడు విషయాలే నన్ను అడ్డుకుంటున్నాయి సమాధానమిచ్చారు.

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మృతి చెందు సమయంలో తన ఆస్తిగా రెండు లక్షల యాభై వేల దిర్హంలను వదిలి వెళ్ళారు.హజ్రత్ సఅద్ రజి అనేక సందర్భాలలో 9 వివాహాలు చేసుకున్నాడు. అల్లాహ్ తాలావారికి 34 మంది పిల్లలను అనుగ్రహించాడు. వారిలో 17మంది కుమారులు కాగా, 17 మంది కుమార్తేలు.

నేడు నేను నమాజ్ తర్వాత కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్ధనలు చదివించెదను. మొదటి జనాజ గౌ॥ సఫ్‌దర్ అలీ గుజ్జర్ గారిది. వీరు మస్జిద్ ఫజల్‌లోని ఆతిథ్య విభాగములో ఐచ్ఛికంగా సేవలు అందించేవారు. కొన్ని రోజులు వీరు ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత జూలై 25వ తేదీన 79 సంవత్సరాల వయస్సులో గుండె నొప్పితో మృతి చెందారు. రెండవ జనాజ గౌ॥ ఇఫ్ఫత్ నసీర్ గారిది. గౌ॥ ప్రొఫెసర్ నసీర్ అహ్మద్ ఖాన్ గారి సతీమణి. మే 3వ తేదీన 90 సంవత్సరముల వయసులో గుండె ఆగిపోవడంతో మృతి చెందారు. మరో జనాజ జమాఅత్ సేవకులైన జనరల్ సెక్రెటరి ఇంగ్లాండ్ కార్యాలయము గౌ॥ అబ్దుర్రహీమ్ సాఖీ గారిది. మార్చి 31వ తేదీన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 ఆగష్టు 2020, (14 జహూర్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత రెండు జుమా ప్రసంగాల ముందు అనుచరుల ప్రస్తావనలో హజ్రత్ సాఅద్ బిన్ అబీ వఖాస్ రజి గారి ప్రస్తావన కొనసాగుచుండెను. ఈ రోజు కూడ వారిని గూర్చియే మరి కొంత మేరకు ప్రస్తావించడం జరుగుతుంది. ఆ ప్రస్తావనలో యుద్ధంను గూర్చి తెల్పుచుంటిని. కావున యుద్ధం జరుగుచున్న సమయంలో అబూ ముహజన్ సఖ్ఫీ అనబడే ఖైది గొలుసులతో బంధించ బడినప్పటికి యుద్ధం చేయాలనే కుతూహలంతో ఉండడాన్ని హజ్రత్ సఅద్ గారి భార్య హజ్రత్ సల్మా రజి బిన్త్ హఫ్సా గారు చూశారు. వాస్తవానికి అతడు మధ్యం సేవించడం వలన హజ్రత్ ఉమర్ రజి అతనిని బహిష్కరించాడు. ఫలితముగా అతడు హజ్రత్ సఅద్ రజి వద్దకు చేరుకున్నాడు. ఇక్కడికి చేరుకున్న తరువాత కూడ అతడు మరల మధ్యం సేవించడం ప్రారంభించాడు. అందువలన హజ్రత్ సఅద్ రజి కూడ అతనికి కొరడా దెబ్బల శిక్షను విధించి, ఆపై అతనిని గొలుసులతో బంధించారు. ఆ యుద్ధ సమయంలో అబూ ముహాజన్ హజ్రత్ సఅద్ రజి సేవకురాలైన జహరాతో “ నేను యుద్ధంలో పాల్గొనాలని అనుకుంటున్నాను. కావున నీవు నా గొలుసులను ఇప్పివేయుము. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నేను ప్రాణాలతో ఉన్నచో మరల త్వరగా వచ్చి గొలుసులతో కట్టివేయించుకుంటాను ” అని వేడుకున్నాడు. అందుకు ఆ సేవకురాలు అతని మాటను నమ్మి అతని గొలుసులను విప్పివేసింది. అబూ ముహాజన్ హజ్రత్ సఅద్ రజి గుర్రంపై స్వారి చేస్తూ యుద్ధ మైదానం వైపు పరుగులు తీసాడు. ఆపై నేరుగా శత్రువు సైన్యంలో చేరి శత్రువుల తెల్లటి ఏనుగుపై దాడి చేశాడు. హజ్రత్ సఅద్ రజి ఆ దృశ్యాలన్నింటిని చూస్తూ, “చూడడానికి ఈ గుర్రం నాదే అయినప్పటికి దీనిపై అబూ ముహజన్ సఖ్ఫీ ఉన్నాడు. ఇది ఎలా?” అని ఆలోచించసాగాడు. ముందుగా తెల్పినట్లుగా హజ్రత్ సఅద్ రజి అనారోగ్య కారణంగా ప్రత్యక్షముగా యుద్ధంలో పాల్గొనలేక పోయారు. వారు దూరంగా కూర్చొని యుద్ధాన్ని వీక్షిస్తూ, నాయకత్వాన్ని వహిస్తున్నారు. మొత్తానికి మూడు రోజుల వరకు యుద్ధం కొనసాగింది. యుద్ధం ముగియగానే అబూ ముహాజన్ వచ్చి మరల గొలుసులతో కట్టి వేయించుకున్నాడు. అప్పుడు హజ్రత్ సఅద్ రజి అబూ ముహజన్‌తో “ఇకపై నీవు ఏ రోజైన మధ్యం సేవించినట్లు తెలిసినచో కఠినముగా శిక్షించెదను” అని హెచ్చరించి అతనిని వదిలి వేసెను. అందుకు అబూ ముహజన్ కూడ ఇకపై ఎన్నడు మధ్యంను సేవించనని ప్రమాణం చేశాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సఅద్ రజి జరిగిన విషయాన్ని హజ్రత్ ఉమర్ రజి కు వ్రాతపూర్వకముగా తెలియజేశారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి “ఒకవేళ అతడు మధ్యం సేవించనని ప్రమాణం చేసినచో అతనిని శిక్షించకుము” అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అబూ ముహజన్ ఇకపై ఎన్నడు మధ్యం సేవించనని ప్రమాణం చేశాడు. అందువలన హజ్రత్ సఅద్ రజి అతనిని విడిచి పెట్టాడు.

(అస్రా ముబష్షిరహ్ రచయిత బషీర్ సాజిద్, పుట 850–851)

పై కథనములో సేవకురాలు విడిచి పెట్టిందని పేర్కొనడం జరిగింది. కాని ఈ ఘటణను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విధముగా తెల్పినారు: హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రముఖ అనుచరులలో ఒకరు. హజ్రత్ ఉమర్ రజి తన ఖిలాఫత్ కాలంలో ఒకసారి ఈరానీయుల సైన్యంతో యుద్ధం చేయడం కోసం వీరిని ముస్లిం సైన్యానికి సైన్యాధ్యక్షుడిగా నియమించారు. అనుకోకుండా ఆ సమయంలో వారి తొడకు ఒక గడ్డ అయ్యింది. ఆ గడ్డ చాలా కాలం వరకు అలాగే ఉండిపోయింది. అనేక రకాల వైద్యాలు చేసినప్పటికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అందుకని వారు “ ఒకవేళ నేను మంచంపైనే ఉన్నచో, సైన్యంతో పాటు యుద్ధంలో పాల్గొనలేకపోయినచో సైనికులు ఈ విషయం తెలుసుకొని పిరికి వారగుదురు” అని భావించి వారు రజి కూడ

సైన్యంతో యుద్ధ మైదానానికి చేరుకొని పంట చేనులలో మంచె కట్టునట్లుగా ఒక వృక్షంపై మంచెను కట్టించుకొని దానిపై కూర్చొని యుద్ధాన్ని దూరం నుండి వీక్షించసాగెను. తద్వారా సైనికులు కూడ తమ సైన్యాధ్యక్షుడు తమతో ఉన్నారని భావించెదరని తలచి, అలా వారు సైనికుల సహాయంతో ఆ మంచెపై కూర్చున్నారు. ఆ రోజులలోనే ఒక అరబ్ నాయకుడు మధ్యం సేవించినట్లు వారి రజికి తెలిసింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: ఇస్లాంలో మధ్యంను నిషేదించబడింది. కాని అరబ్‌లకు మాత్రం మధ్యం సేవించు అలవాటు అధికముగా ఉండేది. అలవాటు అయినచో అలవాటును దూరం చేసుకొనుటకు చాలా కష్టమవుతుంది. ఆ అరబ్ నాయకుడు కూడ ఇస్లాం స్వీకరించి కేవలం రెండు మూడు సంవత్సరాలు అయినందున ఆ అలవాటును త్వరగా వదులుకోలేక పోయాడు. మొత్తానికి ఆ అరబ్ నాయకుడు నూతన ముస్లిం మధ్యం సేవించిన విషయం తెలియగానే హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి అతనిని బంధించారు. ఆ రోజులలో ప్రత్యేకించి జైల్లు ఉండేవి కావు. ఎవరినైన బంధించ వలసి వచ్చినచో వారిని ఒక గదిలో బంధించే వారు. ఆపై ఆ గది ముందు కాపలాగా ఒకరిని నియమించేవారు. కావున ఆ క్రమంలోనే ఆ నూతన ముస్లిం అరబ్ నాయకుడిని కూడ గదిలో బంధించి ఒకరిని కాపలాగా నియమించడం జరిగింది. మరల ఇలా వ్రాసారు: ఆ సంవత్సరంను ఇస్లాం చరిత్రలో ఒక అంధాకార సంవత్సరముగా చెప్పుకోవడం జరుగుతుంది. ఎందుకనగా ఆ సంవత్సరము జరిగిన యుద్ధంలో ముసల్మానులకు చాలా నష్టం వాటిల్లింది. యద్ధం జరుగుచున్నప్పుడు ఒక సందర్భములో ఏనుగులను చూసి ముసల్మానుల గుర్రాలు పరుగెత్తడం ప్రారంభించాయి. అలా పరుగెత్తుతూ దగ్గరిలో ఉన్నటు వంటి నదిలోకి దూకాయి. ఫలితముగా అరబ్‌లకు ఈత కొట్టడం తెలియనందున ఆ నదిలో మునిగి చాలా మంది ముసల్మానుల సైన్యం మరణించింది. అందుకే ఆ సంవత్సరమును అంధాకార సంవత్సరముగా పేర్కొనడం జరుగుతుంది. మొత్తానికి ఆ ముస్లిం అరబ్ నాయకుడు గదిలో బంధించబడ్డాడు. ముస్లిం సైనికులు యుద్ధం చేసి వచ్చి ఆ గది ముందు కూర్చొని ఈ రోజు ముస్లిం సైన్యానికి చాలా నష్టం వాటిల్లింది అని చర్చించుకునేవారు. అతడు కూడ వినేవాడు, పైగా తాను యుద్ధంలో పాల్గొనలేక పోవుచున్నాను అని బాధ పడేవాడు. నిశ్చయముగా అతనిలో ఒక బలహీనత ఉన్నది. అతడు మధ్యంను సేవించాడు. కాని అతడు చాలా ధీరత్వం గలవాడు. యుద్ధం చేయాలనే ఉత్సాహం గలవాడు. యుద్ధంలో ముసల్మానులకు వాటిల్లిన నష్టాన్ని గూర్చి వింటూ బంధించబడిన సింహం బోనులో తిరుగుచున్నట్లుగా అతడు కూడ గదిలో తిరుగసాగాడు. అలా తిరుగుచూ పద్యం పాడేవాడు. దాని అర్థం ఈ విధముగా గలదు. నీవు నీ వీరత్వాన్ని ప్రదర్శిస్తూ నేడు ఇస్లాంను కాపాడేవాడివి. కాని నీవు బంధించబడ్డావు. హజ్రత్ సఅద్ గారి భార్యకూడ చాలా ధీరత్వం గల మహిళ. ఒకరోజు ఆమే అతని గది ముందు నుండి వెళ్ళుచుండగా ఆ పధ్యాన్ని విన్నారు. అటుగా చూడగా అక్కడ కాపలా కొరకు ఎవరు లేరు. అప్పుడు ఆమే ఆ గది వద్దకు వెళ్ళి ఆ ఖైదితో " సఅద్ రజి నిన్ను బంధించిన విషయం నీకు తెలియదా?. నేను నిన్ను విడిచి పెట్టిన విషయం సఅద్ రజికు తెలిసినచో వారు నన్ను కూడ క్షమించరు. కాని నీవు నీ కోరికను నెరవేర్చు కుంటూ ఇస్లాంకు సహకరించడం కొరకు నీవు చూపే తపన వలన నాకు నిన్ను విడిచి పెట్టాలనిపిస్తుంది." అని తమ అభిప్రాయమును తెల్పినారు. అందుకు అతడు ఇప్పుడు యుద్ధం జరుగుతున్నందున మీరు నన్ను విడిచి పెట్టినచో నేను యుద్ధంలో పాల్గొని మరల యుద్ధం ముగియగానే వెంటనే వచ్చి ఈ గదిలో బంధించుకుంటాను అని సమాధాన మిచ్చాడు. ఆ మహిళ హృదయంలో కూడ ఇస్లాం పట్ల చింతన గలదు. పైగా ఇస్లాంను కాపాడుకోవాలనే ఉత్సాహం కూడ గలదు. అందుకే ఆ మహిళ అతనిని గదిలో నుండి విడిచిపెట్టారు. ఫలితముగా అతడు యుద్ధంలో పాల్గొని ఎంతో ధైర్యంతో పోరాడినాడు. అతని వీరత్వంను చూసి వెనుకడుగు వేయబోతున్న ఇస్లాం సైన్యం కూడ ముందడుగు వేస్తూ విరోచితముగా పోరాడింది. కాని సఅద్ రజి అతనిని గుర్తుపట్టాడు. ఆపై ఇలా అన్నారు: మధ్యం సేవించినందుకు నేను బంధించినటు వంటి ఒక ఖైది ఈ రోజు యుద్ధంలో పాల్గొన్నాడు. అతడు తన ముఖాన్ని కప్పిపుచ్చుకున్నప్పటికి నేను అతడి యుద్ధ విధానంను మరియు అతని మెరుపు దాడుల వలన అతనిని గుర్తుపట్టాను. అతనిని విడిచిన వ్యక్తిని కూడ నేను త్వరగా గుర్తించెదను. అతనిని కూడ కఠినముగా శిక్షించెదను అని అన్నారు. హజ్రత్ సఅద్ రజి మాటలు విన్న తరువాత వారి భార్యకు కోపం వచ్చింది. అందుకే ఆమే వారి రజి తో " నీకు సిగ్గుగా లేదా!, నీవు చెట్టుపై మంచె కట్టించుకొని కూర్చున్నావు. పైగా తన ప్రాణాలను లెక్క చేయకుండా శత్రువు సైన్యంలో చేరి, సైన్యాన్ని చీల్చి చెండాడే వ్యక్తిని బంధించావు. నేనే అతనిని ఖైది నుండి విడిపించాను. నీకు ఇష్టం వచ్చినట్లు చేసుకో అని సమాధానం ఇచ్చింది. మొత్తానికి ఈ వివరణాత్మక ఘటనను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక మహిళ సమావేశంలో ప్రసంగించారు. ఆపై మరల ఇలా తెల్పినారు: మొత్తానికి మహిళలు ఇస్లాం పటిష్టత కొరకు చాలా గొప్ప కార్యాలు చేపట్టారు. కావున నేడు కూడ అహ్మదీయ మహిళలు ఆ ఉదాహరణలను తమ ముందుంచుకోవలెను.

(సేకరణ: కురూనే ఊలా కి ముసల్మాను ఖవాతీన్ క నమూన, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 25, పుట 428-430)

అదే విధముగా మహిళలు చేసిన త్యాగాలను గూర్చి మరొక ఘటనను కూడ వినండి. ఈ ఘటన కూడ హజ్రత్ సఅద్ రజితో ముడిపడి యున్నది.

అన్సార్ తెగలోని బనూ సులైం కుటుంబానికి చెందిన ప్రముఖ కవియిత్రి మరియు అనుచరురాలు హజ్రత్ ఖున్సా రజి తన నలుగురు కుమారులను ఆ యుద్ధంలో దైవ మార్గంలో కోల్పోయినది. హజ్రత్ ఖున్సా రజి గారి భర్త మరియు వారి సోదరుడు వారి యవ్వనంలోనే వీర మరణం పొందారు. హజ్రత్ ఖున్సా రజి తన పిల్లలను ఎంతో గొప్పగా పెంచి పోషించి నది. ఖాదిసియా యుద్ధపు చివరి రోజున ఉదయం వేళ యుద్ధం కన్న ముందు హజ్రత్ ఖున్సా రజి తన పిల్లలను ఉద్దేశిస్తూ " ఓ నా కుమారులారా! మీరు మీ ఇష్టపూర్వకముగా ఇస్లాంను స్వీకరించారు. మీ ఇష్టపూర్వకముగానే ప్రస్థానం చేశారు. అతడు తప్ప మరో ఆరాధ్యదైవమే లేని ఆ అల్లాహ్ పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నేను మీ వంశానికి, కుటుంబానికి ఎలాంటి అపకీర్తి, అప్రతిష్ట తీసుకరాలేదు. ఈ ప్రాపంచిక జీవనం కంటే పరలోక జీవితమే ఉత్తమమైనదనే విషయాన్ని గుర్తుంచుకొనుము. కుమారలారా! స్థిరముగా ఉండండి. ధైర్యముగా ఉండండి. ఒకరికొకరు సహకరించుకొంటూ యుద్ధం చేయండి. ధార్మికతను అలవర్చుకోండి. జోరుగా యుద్ధం జరుగుచున్నప్పుడు, యుద్ధం తీవ్రంగా కొనసాగుచున్నప్పుడు, వాహన దారులు తమ చాతిని చూపుతూ యుద్ధం చేయుచున్నప్పుడు మీరు మీ పరలోక జీవితాన్ని చక్కదిద్దు కొనుటకు ఆ యుద్ధంలో పాల్గొనుము" అని హితబోధ చేశారు. హజ్రత్ ఖున్సా రజి కుమారులు వారి హితోపదేశంను అనుసరిస్తూ తమ గుర్రాలను వేగంగా పరిగెత్తిస్తూ ఉద్వేగభరిత పద్యాలు పాడుతూ యుద్ధంలో పాల్గొన్నారు. వీరత్వంతో యుద్ధం చేస్తూ అమరులైనారు. ఆ రోజు సాయంత్రం కంటే ముందే ఖాదిసియా కోటపై ఇస్లాం పతాకం ఎగరవేయడం జరిగింది. హజ్రత్ ఖున్సా రజికు నీ నలుగురు కుమారులు వీరమరణం పొందారని తెలుపగా, వారు "అల్లాహ్ కు కృతజ్ఞతలు. అల్లాహ్ వారికి అమరత్వంను ప్రసాదించాడు. ఈ గౌరవం నాకు తక్కువేమి కాదు. వారు దైవ మార్గంలో ప్రాణాలు అర్పించారు. అల్లాహ్ తాలా తన కరుణామయ నీడలో మాకు చోటును కల్పించునను నమ్మకం నాకు ఉన్నది" అని సమాధానమిచ్చారు.

ఖాదిసియాను జయించిన తరువాత ఇస్లామీయ సైన్యం బాబిల్‌ను జయించింది. ప్రస్తుత ఇరాక్ దేశంలోని ప్రముఖ నగరం పేరు బాబిల్. హారూత్ మరియు మారూత్‌ల ప్రస్తవనలో ఖుర్‌ఆన్ మజీద్ కూడ ఈ నగరంను గూర్చి ప్రస్తావించింది. నేడు కూఫా ఉన్నచోటనే ఆ నగరం ఉండేది. నగరాల వివరణలో ఈ నగరంను గూర్చి కూడ పొందుపర్చడం జరిగింది. మరల ఇలా లిఖించబడినది. బాబిల్‌ను జయించిన తరువాత కోసా అనే చారిత్రాత్మక నగరానికి చేరుకున్నారు. ఈ ప్రాంతములోనే నమ్రూద్ హజ్రత్ ఇబ్రాహీం (అ)ను బంధించాడు. ఆ కారాగార ప్రాంతంను నేటికి సూచన ప్రాయంగా కాపాడడం జరిగింది. హజ్రత్ సఅద్ రజి అక్కడికి చేరుకొని ఆ కారాగారమును చూసి పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ సూక్తిని పఠించారు. తిల్‌కల్ అయ్యామ్

నుదావిలుహా బైనన్నాసి (ఆలే ఇమ్రాన్: 141). అనగా నేటి రోజులలో మార్గదర్శనం పొందుటకై పూర్వీకుల మధ్య అటు ఇటు తిరుగుచున్నట్లు ఉన్నది.

మరల కోసా నుండి ఇస్లామీయ సైన్యం ముందుకు వెళ్ళుతూ బహ్‌రహ్ షేర్ అనే ఒక నగరానికి చేరుకున్నది. మొఅజముల్ బలదాన్ గారు నగరాల పేర్లను పొందు పర్చినప్పుడు ఆ నగరాన్ని బహూరే సీర్ అని పేర్కొనడం జరిగింది. బహూరే సీర్ దజ్‌లా నదికి పశ్చిమాన ఉన్నటు వంటి ఇరాక్ దేశంలోని మదాయిన్ అనే నగరానికి సమీపంలోని బాగ్దాద్‌కు అటు ఇటుగా ఉన్నటు వంటి ప్రాంతం. అక్కడ కిస్రా రాజు యొక్క వేట సింహం ఉండేది. హజ్రత్ సఅద్ రజి సైన్యం ఆ నగర సమీపంనకు చేరగానే కిస్రా సైనికులు ఆ సింహాన్ని సైన్యంపై వదిలారు. సింహం గర్జిస్తూ సైన్యంపై దాడి చేసింది. హజ్రత్ సఅద్ రజి సోదరుడు హాషిం బిన్ అబీ వఖాస్ గారు సైన్యపు మొదటి బృందానికి నాయకులు. వారు సింహంపై తన ఖడ్గంతో ఎంత గట్టిగా దాడి చేశారనగా సింహం అక్కడిక్కడే కుప్పకూలిపోయింది.

ఆ యుద్ధంలోనే మదాయిన్ నగరాలతో యుద్ధం జరిగింది. మదాయిన్ నగరాలలోనే కిస్రా యొక్క తెల్లని రాజభవనాలు, రాజమందిరం వంటివి ఉండేవి. ముసల్మానులకు మరియు మదాయిన్ నగరాల మధ్య దజ్లా నది అడ్డుగా ఉండెను. ఈరానీయులు నదిపై ఉన్నటువంటి అన్ని వంతెనలను కూలగొట్టారు. హజ్రత్ సఅద్ రజి సైన్యంను ఉద్దేశిస్తూ " ఇస్లాం శత్రువులు నదిని అడ్డుగా చేసుకున్నారు. కావున ఆ నదిని ఈదుకుంటూ ముందుకు వెళ్ళెదము పదండి" అని పిలుపునిచ్చారు. ఆపైవారు తమ గుర్రాన్ని ఆ నదిలోకి పరుగెత్తించారు. హజ్రత్ సఅద్ రజి సైనికులు కూడ తమ నాయకున్ని అనుసరిస్తూ తమ గుర్రాలను కూడ నదిలోకి పరుగెత్తించారు. అలా ఇస్లామీయ సైన్యం నదిని దాటి ఒడ్డుకు చేరుకుంది. ఈరానీయులు ఈ దృష్యాలను చూసి భయభ్రాంతులకు గురై వింత ప్రాణులు వచ్చారు వింత ప్రాణులు వచ్చారు అంటూ అరుస్తూ పరుగులు తీశారు. ముసల్మానులు ముందుకు వెళ్ళి నగరాన్ని మరియు రాజ భవనాలను జయించారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తి అయినది. హుజూర్ (స) అహ్‌జాబ్ యుద్ధంలో గుంతలు త్రవ్వుచున్నప్పుడు అడ్డు వచ్చిన ఒక బండ రాయిని పగల గొడుతూ ఈ భవిష్యవాణి చేశారు. అనగా మదాయిన్‌లో ఉన్నటు వంటి తెల్లని రాజ భవనాలు కూలిపోవడంను నాకు చూపించడం జరిగింది అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఆ భవనాలు నిర్మానుష్యంగా పడి ఉండడాన్ని చూసి హజ్రత్ సఅద్ దుఖాన్ అధ్యాయంలోని ఈ సూక్తిని పఠించారు. కం తరకూ మిన్ జన్నాతిన్ వ ఉయూనిన్ వ జరూఇన్ వ మఖామిన్ కరీం వ నెఅమతిన్ కాను ఫిహా ఫాకిహీన్. కజాలిక వ ఔరస్‌నాహా ఖౌమన్ ఆఖరీన్. (అద్దుఖాన్:26-29) అనగా: ఎన్నో తోటలను, చెలిమలను వారు వదిలి వేసినారు. అదే విధముగా పంట పొలాలను, గౌరవ మర్యాధలను మరియు సుఖాలను కల్గించిన భోగభాగ్యాలను కూడ. అలాగే జరిగింది. మేము మరొక జాతిని అందుకు అర్హులము చేశాము.

మొత్తానికి హజ్రత్ సఅద్ రజి హజ్రత్ ఉమర్ రజికు వివరణా త్మకమైన నివేదికను పంపిస్తూ ఇంకా ముందుకు వెళ్ళుటకు అనుమతి నివ్వాలని కోరారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అందిన విజయాలకు సంతోషించుము. విజయం సాధించిన రాజ్యాలలో పాలన వ్యవస్థను చక్కదిద్దుము అని సమాధానం పంపారు. కావున హజ్రత్ సఅద్ రజి మదాయిన్ నగరాన్ని రాజధానిగా నిర్ణయిస్తూ, పరిపాలన వ్యవస్థను చక్కదిద్దుటకు ప్రయత్నించి ఎంతో ఉన్నతముగా పరిపాలనను అందించారు. ఈ క్రమంలోనే హజ్రత్ సఅద్ రజి ఇరాక్ దేశపు జనాభా లెక్కలు పూర్తి చేయించారు. దేశ సరిహద్దుల కొలతలు వేయించారు. ప్రజల సౌకర్యము, సౌలభ్యం కొరకు తగిన ఏర్పాట్లు చేయించారు. ఆపై తమ ఉన్నత కార్యాచరణ, ఉన్నత పాలన దక్షతల ద్వారా అల్లాహ్ తాలా వారికి కేవలం యుద్ధ నైపుణ్యమే గాకుండా పాలన దక్షతను కూడ అందించాడని నిరూపించి చూపారు. ముసల్మానులు విజయాన్ని సాధించిన తరువాత ప్రజలను పట్టించుకోలేదని ప్రచారం చేస్తుంటారు. కాని నిజానికి ముసల్మానులు విజయం సాధించిన ప్రాంతాలలో గతంలో కన్న ఎక్కువ సౌకర్యాలను ప్రజలకు అందించుటకు ప్రయత్నించే వారు.

తరువాత కూఫా పట్టణ నిర్మాణం. అరబ్‌లకు మదాయిన్ నగరాల వాతవరణం, పరిసరాలు అనుకూలంగా లేనందున అనారోగ్యం నుండి కాపాడుకొనుటకు హజ్రత్ సఅద్ రజి హజ్రత్ ఉమర్ రజి అనుమతితో ఒక నూతన పట్టణాన్ని నిర్మించారు. అందులోని ఒక్కొక్క వీధిలో అరబ్‌కు చెందిన ఒక్కొక్క తెగవారికి నివసింపజేశారు. పట్టణం మధ్యలో ఒక పెద్ద మస్జిద్‌ను నిర్మింపజేశారు. ఆ మస్జిద్‌లో ఒకేసారి 40 వేల మంది కలసి నమాజ్ సల్పవచ్చును. వాస్తవానికి కూఫా పట్టణాన్ని సైనిక పటాలముగా చెప్పుకోవచ్చును. అనగా కేవలం సైనికులే నివాసముండేవారు. అందులో ఒక లక్ష మంది సైన్యాన్ని నివసింపజేశారు. ఈ అంశంను గూర్చిన వివరాలు ఇలా ఉన్నాయి. హజ్రత్ సఅద్ రజి చాలా కాలం పాటు మదాయిన్ నగరాలలో ఉన్నారు. ఫలితముగా అక్కడి వాతవరణం, గాలి, నీరు అరబ్‌ల రూపురేఖలను ప్రభావితం చేస్తున్నాయని గ్రహించారు. ఈ విషయాన్ని హజ్రత్ ఉమర్ రజికు తెలుపగా, వారు రజి అరబ్‌కు సమీపంలో ఏదేని ఒక ప్రాంతాన్ని ఎంచుకొని అక్కడ ఒక నూతన పట్టణాన్ని నిర్మించమని, ఆ పట్టణంలో సైనిక బలగాలను నివసింపజేసి, ఆ పట్టణాన్నే ఆ రాజ్య రాజధానిగా ప్రకటించమని అదేశించారు. హజ్రత్ సఅద్ రజి ఆ ఆదేశం మేరకు మదాయిన్ నగరాలకు దూరంగా ఒక విశాలమైన పట్టణానికి పునాదులు వేస్తూ దానికి కూఫా అని నామకరణం చేశారు. అలా అరబ్‌కు చెందిన వివిధ తెగల వారిని వివిధ వీధులలో నివసింపజేశారు. ఆ పట్టణం మధ్యలో ఒక విశాలమైన వైభవోపేతమైన మస్జిద్‌ను కూడ నిర్మించారు. ఆ మస్జిద్ ఒకేసారి 40వేల మంది కలసి నమాజ్ సల్పుటకు సౌకర్యవంతముగా ఉండెను. మస్జిద్‌కు ప్రక్కనే బైతుల్‌మాల్ భవనంను మరియు తమ నివాస భవనంను కూడ నిర్మించారు. తమ నివాస భవనానికి ఖసరే సఅద్ అని నామకరణం చేశారు. (సేకరణ: రోషన్ సితారే, పుట 84-88) (సీరతుస్సహాబ, సంపుటి 2, పుట 117-118) ( ముఅజముల్ బల్దాన్, అనువాదం పుట 56, ) ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 610)

ఆ తరువాత హిజ్రి 21వ సంవత్సరములో నిహావంద్ యుద్ధం జరిగింది. ఈరానీయులు ఇరాక్-ఏ- అజమ్‌లతో అనగా ఫారసీయుల వద్ద ఉన్నటు వంటి ఇరాక్ భూభాగంలో ఈరానీయులు ముసల్మానులకు వ్యతిరేకముగా యుద్ధ సన్నహాలు ప్రారంభించారు. అంతేగాకా ముసల్మానులు జయించిన ప్రాంతాలను తిరిగి స్వాధినం చేసుకొనుటకు మరియు ముసల్మానులతో యుద్ధం చేయుటకు నిహావంద్ ప్రాంతంలో ఒక లక్ష యాభై వేల సైన్యంను ప్రోగు చేశారు. హజ్రత్ సఅద్ రజి ఈ సమాచారాన్ని హజ్రత్ ఉమర్ రజికు తెలియజేయగా, హజ్రత్ ఉమర్ రజి సలహాదారుల అభిప్రాయం మేరకు ఇరాక్‌కు చెందిన హజ్రత్ నుఅమాన్ బిన్ మఖ్రన్ మజ్నిని ముసల్మాను సైన్యానికి నాయకునిగా నియమించారు. ఆ సమయంలో హజ్రత్ నుఅమాన్ కిస్కర్ అనే ప్రాంతములో ఉన్నారు. కిస్కర్ ప్రాంతం అనగా నెహర్వాన్ నుండి బస్రాకు సమీపంలో ఉన్నటు వంటి దజ్లా నది పరివాహక ప్రాంతం వరకు. ఈ ప్రాంతంలో రెండు పదుల సంఖ్యలో గ్రామాలు, పల్లెలు గలవు. మొత్తానికి హజ్రత్ ఉమర్ వారిని నిహావంద్ చేరుకోవాలని ఆదేశించారు. ఒక లక్ష యాభై వేల ఈరాన్ సైన్యానికి భిన్నముగా ముసల్మానుల సైన్యం 30వేలు మాత్రమే ఉండెను. హజ్రత్ నుఅమాన్ రజి సైనిక పటాలములో తిరుగుతూ అందరిని ఉద్దేశిస్తూ "ఒకవేళ ఈ యుద్ధంలో నేను అమరుడినైనచో నా బదులుగా హుజైఫా సైన్యాధ్యక్షుడు అవుతాడు. ఒకవేళ వారు అమరులైనచో ఫలాన వ్యక్తి సైన్యాధ్యక్షులు అవుతారు" అని తెల్పినారు. అలా వారు ఒకరి తరువాత ఒకరిగా ఏడుగురి పేర్లు తెలిపారు. ఆ తరువాత "ఓ అల్లాహ్! నీ ధర్మానికి వైభవాన్ని ప్రసాదించుము. నీ దాసులకు సహకరించుము. నుఅమాన్‌కు అందరి కంటే ముందుగా అమరత్వంను ప్రసాదించుము" అని అల్లాహ్‌తో దుఆ చేశారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఓ అల్లాహ్! నేను నీతో దుఆ చేయుచున్నాను. ఇస్లాం గౌరవాన్ని చాటునట్టి దృశ్యాన్ని చూపి నా కన్నులకు చల్లదనాన్ని ప్రసాదించుము. ఆపై నాకు అమరత్వంను ప్రసాదించుము. యుద్ధం ప్రారంభమైనది. ముసల్మానులు ఎంతో విరోచితముగా పోరాడసాగారు. సూర్యాస్తమయం కంటే ముందే యుద్ధ మైదానం ముసల్మానుల

ఆధీనంలోకి వచ్చినది. ఆ యుద్ధంలోనే హజ్రత్ నుఅమాన్ రజి అమరుడైనారు. అబూ లూలూ ఫిరోజ్ ఆ యుద్ధంలోనే ఖైధిగా పట్టుబడ్డాడు. బానిసగా హజ్రత్ ముఘైరహ్ బిన్ షుఅబ వాటాకు వచ్చారు. ఈ వ్యక్తియే తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ రజిపై దాడి చేసి వారిని అమరున్ని చేశాడు. హజ్రత్ ఉమర్ నిహావంద్ అమీర్ గారికి ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖలో "ఒకవేళ అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని చేకూర్చినచో యుద్ధ సంపదలో నుండి 1/5వ భాగంను బైతుల్ మాల్‌లో జమా చేసి మిగిలిన సంపదను ముసల్మానులలో పంచి పెట్టగలరు. ఒకవేళ ఈ సైన్యం చనిపోయినచో ఎలాంటి నష్టం లేదు. ఎందుకనగా భూమి పైభాగం కన్న దాని క్రింది భాగం అనగా సమాధి చాలా శ్రేష్టమైనది" అని గలదు.

హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఒకసారి బనూ అసద్ తెగకు చెందిన వారు హజ్రత్ సఅద్ రజి నమాజ్ చదువించు విధానంపై అభ్యంతరంను తెల్పినారు. సరిగా నమాజ్ చదువించడం లేదని వారిని గూర్చి హజ్రత్ ఉమర్‌కు ఫిర్యాదు చేశారు. హజ్రత్ ఉమర్ హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమాను పరిశోధనకై పంపించారు. తద్వారా ఆ ఫిర్యాదు అసత్యమైనదని తెలిింది. కాని కొన్ని అని వార్య కారణాల వలన హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సఅద్ రజిను మదీనాకు పిలిపించారు. (రోషన్ సితారే, సంపుటి 2, పుట 88-90) (షరఅ జర్కాని అలా మవాహిబు లిద్దీనియా, సంపుటి 4, పుట 539, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) ముఅజముల్ బల్దాన్ అనువాదం 292)

ఇందుకు తగిన వివరణ సహి బుఖారిలో ఈ విధముగా గలదు. హజ్రత్ జాబిర్ బిన్ సమ్రత్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: కూఫా వారు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు వద్ద హజ్రత్ సఅద్ రజిను గూర్చి ఫిర్యాదు చేశారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సఅద్ రజిను పదవి నుండి తొలిగించారు. హజ్రత్ అమ్మార్ రజిను వారికి అమీర్‌గా నియమించారు. కూఫా ప్రజలు హజ్రత్ సఅద్ రజిను గూర్చి వారికి సరిగా నమాజ్ చదువించడం కూడ రాదని ఫిర్యాదు చేశారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి వారిని పిలిపించారు. ఆపై వారిని ఓ అబూ ఇస్‌హాఖ్! హజ్రత్ సఅద్‌ను అబూ ఇస్‌హాఖ్ అని కూడ పిలిచేవారు. మీరు సరిగా నమాజ్ చదువించడం లేదని వీరు ఫిర్యాదు చేస్తున్నారు అని అడుగగా, అందుకు అబూ ఇస్‌హాఖ్ " దేవుని ప్రమాణం! నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదువించినట్లుగానే నమాజ్‌ను చదువిస్తున్నాను. ఏ మాత్రం తక్కువ చేయడం లేదు. ఇషా నమాజ్ చదువించునప్పుడు మొదటి రెండు రకాతులు ఎక్కువ సమయం, చివరి రెండు రకాతులు తక్కువ సమయంలో నమాజ్ చదివిస్తున్నాను " అని సమాధానమిచ్చారు. అప్పుడు ఉమర్ రజి " ఓ అబూ ఇస్‌హాఖ్! నీవు ఇలాగే చదివిస్తున్నావని నేను కూడ భావించాను. నాకు కూడ నమ్మకం ఉన్నది" అని తెల్పినారు.

ఆ తరువాత ఇద్దరు వ్యక్తులను లేదా కొందరిని కూఫా ప్రజలను అడిగి తెలుసుకోవడం కోసం హజ్రత్ సఅద్ రజితో కలపి కూఫాకు పంపించారు. వారు ఏ మస్జిద్‌ను వదిలి పెట్టకుండా అన్నింటిలో హజ్రత్ సఅద్ రజిను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందరు హజ్రత్ సఅద్ రజిను పొగిడారు. చివరికి వారు బనూ అబస్ తెగకు చెందిన మస్జిద్‌కు వెళ్ళారు. అందులో ఉసామా బిన్ ఖతాదా అనే వ్యక్తి అతనిని అబూ సఅదా అని కూడ పిలుస్తుంటారు. అతడు ఇట్లన్నాడు. మీరు ప్రమాణ పూర్తిగా మమ్ములను అడుగుచున్నారు. కావున మేము నిజాన్ని చెబుతున్నాము. వాస్తవమేమనగా హజ్రత్ సఅద్ రజిసైన్యంతో పాటు యుద్ధంలో పాల్గొనేవారు కాదు. యుద్ధ సంపదను సమానంగా పంచి పెట్టేవారు కాదు. న్యాయబద్ధముగా తీర్పునిచ్చే వారు కాదు అని వారు హజ్రత సఅద్ రజిపై ఆరోపణలు చేశారు. అతని మాటలు విన్న తరువాత హజ్రత్ సఅద్ రజి ఇలా అన్నారు. చూడండి! దేవుని ప్రమాణంగా నేను మూడు దుఆలు చేస్తున్నాను. ఓ అల్లాహ్! ఒకవేళ నీ ఈ దాసుడు అసత్యుడైనచో, కేవలం కపటం మరియు పేరు ప్రతిష్టల కొరకే నాకు వ్యతిరేకముగా సాక్ష్యమిస్తున్నచో అనగా నాపై ఆరోపణలు చేయుచున్నచో నీవు అతని వయస్సును పెంచుము. అతని అవసరాలను పెంచుము. అతని సమస్యలను పెంచుము అని దుఆ చేశారు. ఆ తరువాత అతనిని ఎలా ఉన్నావని ఎవరు అడిగిన కూడ అనగా ఆరోపణలు చేసిన వ్యక్తిని అతడు నేను చాలా వృద్ధుడినైనాను. చాలా దుర్భర స్థితిలో ఉన్నాను. అనేక సమస్యలలో చిక్కుకొని ఉన్నాను, హజ్రత్ సఅద్ శాపం నాకు తగిలింది అని సమాధానం ఇచ్చేవాడు. అనగా ప్రజలు తప్పుడు ఆరోపణలు చేయించారు. అందుకు ఫలితాన్ని అనుభవిస్తున్నాను అని చెప్పేవాడు. అబ్దుల్ మలిక్ ఇలా ఉల్లేఖించారు: నేను ఆ తరువాత కూడ అతనిని చూశాను. వృద్ధాప్యం వలన అతని కనుబొమ్మలు అతని కన్నులపై వాలిపోయాయి. ఆశ్చర్యకర విషయమేమనగా ఆ వయస్సులో కూడ అతడు దారిలో నడిచేవారిని ఆటపట్టిస్తూ, వారితో పరిహాసం చేసేవాడు. ఇది అతని గుణగణాల స్థితి. బుఖారిలో పూర్తిగా వివరముగా గలదు. (సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ వ జవాబుల్ ఖరాఅతు లిల్ ఇమామ్ వల్ మాఅమూమ్..... హదీస్ 755).

మొత్తానికి ఆ ఆరోపణల వలన హజ్రత్ సఅద్ రజికు చాలా బాధ కల్గింది. ఒక సందర్భములో వారిట్లన్నారు: దైవ మార్గంలో బాణాలు విసిరిన అరబ్‌లలో నేను మొదటి వాడిని. మేము ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు యుద్ధాలలో పాల్గొనేవారము. మా స్థితి ఎలా ఉండేదనగా మాకు తినడానికి తిండి కూడ సరిగా లభించేది కాదు. చెట్ల ఆకులను తినేవారము. మాలో ప్రతి ఒక్కరు మేకలు, ఒంటెలు విసర్జించినట్లుగా విసర్జించేవారు. అనగా ఎండిపోయిన స్థితిలో విసర్జించేవారము. కాని పరిస్థితి ఇప్పుడు ఎలా ఉన్నదనగా, బనూ అసద్, ఇబ్నే ఖజీమా నాకు ఇస్లాం పద్దతులు నేర్పుచున్నారు. ఇప్పుడు నేను పూర్తిగా నిస్సహాయ స్థితిలో ఉన్నాను. నా కార్యదీక్షత మొత్తం వృధా అయిపోయింది. పైగా బనూ అసద్ ప్రజలు హజ్రత్ ఉమర్ రజి వద్ద నాపై నింద వేశారు. పైగా అతడు సరిగా నమాజ్ చదువించలేక పోవుచున్నాడు అని కూడ అన్నారు. ఇదికూడ బుఖారికి చెందిన హదీస్.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబూ సఅద్ బిన్ అబీ వఖాస్, హదీస్ సంఖ్య 3728) (సునన్ తిర్మిజి, అబువాబుల్ జిహద్ బాబ్ మా జాఅ ఫీ మయీషత అస్‌హాబు నబీయ్యి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ సంఖ్య 2365-2366)

హిజ్రి 23వ సంవత్సరములో హజ్రత్ ఉమర్ రజి పై హత్యాప్రయత్నము జరిగింది. అప్పుడు ప్రజలు హజ్రత్ ఉమర్ రజితో మీరు మీ తరువాత ఖలీఫాగా ఎవరినైన ప్రకటించండి అని కోరినారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ ఎన్నిక కొరకు ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఆ కమిటిలో హజ్రత్ ఉస్మాన్‌రజి, హజ్రత్ అలీరజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవ్‌హాం రజి, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్‌లు రజి గలరు. వీరిలో నుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోండి అని హజ్రత్ ఉమర్ రజి సూచించారు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వీరిని స్వర్గంలో ప్రవేశించుదరని తెల్పినారు. మరల ఇలా అన్నారు. ఒకవేళ ఖిలాఫత్ సఅద్ బిన్ వఖాస్‌రజికు లభించినచో వారే ఖలీఫాగా వ్యవహరించెదరు. అలా కానిచో మీలో ఎవరు ఖలీఫాగా ఎన్నుకోబడినను వారు హజ్రత్ సఅద్ రజితో సహాయ సహకారాలు తీసుకోగలరు. ఎందుకనగా నేను వారికి పదవి విరమణ ఇచ్చినది వారు సరిగా పని చేయడం లేదని కాదు. పైగా వారు ఎలాంటి మోసానికి పాల్పడలేదు.

(సహి బుఖారి కితాబుల్ ఫజాయిలుల్ అస్‌హాబు అన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం, బాబ్ ఖిస్సతుల్ బైఅతు వల్ ఇత్తిఫాఖూ అలా ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ హదీస్ సంఖ్య 3700) ( సహీ బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ మా జాఅ ఫీ ఖబరు నబ్బీయు సల్లల్లాహు అలైహి వసల్లం వ అబీ బకర్ వ ఉమర్ హదీస్ సంఖ్య 1392)

హజ్రత్ ఉస్మాన్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడినప్పుడు వారు హజ్రత్ సఅద్ రజిను మరల కూఫాకు గవర్నర్‌గా నియమించారు. అలా వారు మూడు సంవత్సరాల వరకు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఏదో కారణం చేత హజ్రత్ సఅద్ రజి మరియు బైతుల్ మాల్‌కు ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజిల మధ్య బేధాభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఆ కారణం చేత హజ్రత్ ఉస్మాన్ రజి వారిని పదవి నుండి తప్పించారు.

హ్రజత్ సఅద్‌ను రజి పదవి నుండి తప్పించిన తరువాత హ్రజత్ సఅద్ రజి మదీనా నుండి దూరంగా ఏకాంతంలో జీవించసాగారు. హ్రజత్ ఉస్మాన్ రజికు వ్యతిరేకముగా ఉద్భవించిన అల్లరులు, అలజడుల కాలంలో కూడ వారు ఏకాంతంలోనే ఉన్నారు. (సీరతుస్సహాబ సంపుటి 2, పుట 120).

మరొక కథనములో ఈ విధముగా గలదు: అల్లరుల కాలంలో ఒకసారి హ్రజత్ సఅద్ రజి కుమారుడు తన తండ్రితో మీరు జిహాద్ చేయకుండా ఉండ డానికి గల కారణమేమిటి అని ప్రశ్నించగా, అందుకు హ్రజత్ సఅద్ రజి విశ్వాసులను అవిశ్వాసులను గుర్తించునట్టి ఖడ్గం నాకు లభించినంత వరకు నేను యుద్ధం చేయను, ప్రస్తుతం ముసల్మానులు ముసల్మానులతోనే యుద్ధం చేస్తున్నారు అని సమాధానము ఇచ్చారు. మరొక కథనములో ఈ విధముగా గలదు: హ్రజత్ సఅద్ రజిఈ విధముగా తెల్పినారు: కన్నులు పెదాలు, నాలుక ఉన్నటు వంటి ఖడ్గం తీసుకరమ్ము. అది ఫలాన వ్యక్తి విశ్వాసుడు, ఫలాన వ్యక్తి అవిశ్వాసుడు అని నాకు తెలియజేయాలి. ఇప్పటి వరకు నేను కేవలం అవిశ్వాసులతోనే పోరాడినాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ , సంపుటి 3, పుట 106, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, లిబ్నాన్ 1990).

సునన్ తిర్మిజీలో ఒక కథనము ఈ విధముగా గలదు. హ్రజత్ సఅద్ రజి హ్రజత్ ఉస్మాన్ రజి కాలంలో తలెత్తిన విపత్తులను గూర్చి ఈ విధముగా తెలియజేశారు. నేను సాక్ష్యమిస్తున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈవిధముగా తెల్పినారు. సమీప కాలంలో అల్లరులు ఉద్భవించును. ఆ సమయంలో నిలబడిన వ్యక్తి కంటే కూర్చొని ఉన్నటు వంటి వ్యక్తి ఉత్తముడు. నిలబడిన వ్యక్తి నడిచే వ్యక్తి కంటే ఉత్తముడు. నడిచే వ్యక్తి పరుగెత్తే వ్యక్తి కంటే ఉత్తముడు. అనగా సాధ్యమైనంత వరకు ఆ అల్లరుల నుండి దూరముండుటకు ప్రయత్నించవలెను. ఎవరో ఒకరు ఒకవేళ ఆ అల్లరుల ప్రభావం మా ఇంట్లో కూడ ఉన్నచో నేను ఏమి చేయాలి అని ప్రశ్నించగా, నీవు ఆదమ్ కుమారుడి వలే వ్యవహరించుము అని సమాధానమిచ్చారు. (సునన్ తిర్మిజి, అబువాబుల్ ఫతన్, బాబ్ మా జాఅ ఇన్నహు తకూను ఫితనతన్ ... హదీస్ 2194).

ఇబ్నే ఆదంను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదు. తనను తాను రక్షించుకొనుటకు పోరాడుము గాని ఇతరులను హతమార్చాలనే సంకల్పంతో పోరాడకుము. పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ ఈ విధముగానే పేర్కొనబడింది. అందుకే వారు (స)ఈ విధమైన సలహాను ఇచ్చి ఉండవచ్చును.

హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో అల్లరులు ప్రారంభమైనప్పుడు ఆ అల్లరులను దూరం చేయుటకు అనుచరులు చేసిన ప్రయత్నాలను గూర్చి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అనుహు ఈ విధముగా తెలియజేశారు:

"వాస్తవానికి హ్రజత్ ఉస్మాన్ రజి వద్ద అనుచరులు ఏకమగుటకు అవకాశం లేకుండెను. అయినా కూడ వారు తమ బాధ్యతలను మరిచిపోలేదు. పరిస్థితుల దృష్ట్యా అనుచరులు తమ బాధ్యతలను రెండుగా విభజించారు. వారిలో అధిక వృద్ధాప్యంలో ఉన్న వారు, గుణగణాల రీత్య ఉన్నతులు మరియు తమ మాటల ద్వారా ఇతరులను ప్రభావితం చేయువారు తమ సమయాన్ని ఇతరులకు నచ్చజెప్పుటలో ఖర్చు చేసేవారు. ఇలాంటి ప్రభావం చూపలేని వారు అనగా వయస్సులో ఉన్నవారు హ్రజత్ ఉస్మాన్ రజిను కాపాడుకొనుటకు ప్రయత్నించేవారు. మరల వారు ఇలా వ్రాసారు: మొదటి వరుసలో ప్రస్తావించ దలచినచో హ్రజత్ అలీ రజి మరియు ఫారిస్‌ను జయించినటు వంటి హ్రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజిలు అల్లరులను అణిచి వేయుటకు చాలా వరకు ప్రయత్నించారు. (ఇస్లామ్ మే ఇఖ్తిలాఫత్ కా ఆగాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 321).

హ్రజత్ ఉస్మాన్ రజి తరువాత హ్రజత్ అలీ ఖిలాఫత్ కాలంలో కూడ హ్రజత్ సఅద్ ఏకాంతంలోనే జీవితాన్ని గడిపినారు. మరొక కథనము ప్రకారం హ్రజత్ అలీ మరియు అమీరే ముఆవియాల మధ్య భిన్నాభిప్రాయాలు ఏర్పడినప్పుడు అమీరే ముఆవియా హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్, హ్రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్, హ్రజత్ ముహమ్మద్ బిన్ ముస్లమా అను ముగ్గురు అనుచరులను తనకు సహాయంను అందించాలని లేఖ ద్వారా కోరినాడు. కాని ఆ ముగ్గురు అనుచరులు సహకరించడానికి తిరస్కరించారు. హ్రజత్ సఅద్ అమీరే ముఆవియాకు ఈ కవితను వ్రాసి పంపించారు.

అరబి కవిత.....

ముఆవియ దావుక అద్దావు - వ లైస లిమా తజిఉ బిహి దవాఉ

అయద్ఊని అబూ హసనిన్ అలాయ్యున్ - ఫలం అర్‌దుద్ మా యషాఉ

వ ఖుల్‌తు లహూ అఅతినీ సైఫన్ బసీరన్ – తమీజ్ బిహిల్ అదావతు వల్ వలాఉ

అతత్‌ము ఫి ల్లజి అఅయా అలియ్యున్ – అలా మా ఖద్ తమిఅత బిహిల్ అఫాఉ

లయౌమున్ మిన్‌హు ఖైరున్ మిన్‌క హయ్యాన్– వ మయ్యెతన్ అనత లిల్ మర్‌ఇల్ ఫిదాఉ

అనువాదం: ఓ ముఆవియా! నీకు జబ్బు ముదిరింది. నీ జబ్బుకు మందే లేదు. అబూ హసన్ అనగా హ్రజత్ అలీ కూడ నన్ను పోరాడమని ప్రోత్సహించారు. కాని నేను వారి మాటను కూడ వినలేదు. పైగా నేను వారితో దివ్యదృష్టి గల మరియు మిత్రువులను, శత్రువులను గుర్తించునట్టి ఖడ్గంను నాకు అందించమని కూడ కోరాను. ఓ ముఆవియా! హ్రజత్ అలీ పిలుపు విని యుద్ధం చేయకూడదని భావించిన వ్యక్తి నీకు సహాయం అందించును అని నీవు నమ్ముచున్నావా?. వాస్తవానికి నీ జీవితం మరియు నీ మరణం కంటే హ్రజత్ అలీ రజి జీవితపు ఒక రోజు ఎంతో శ్రేష్టం. అంత గొప్ప వ్యక్తికి వ్యతిరేకముగా పోరాడుటకు నీవు నన్ను ఆహ్వానిస్తున్నావా?. ఇది ఉసదుల్ ఘాభాకు చెందిన కథనము. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 455, సఅద్ బిన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ )

మరొక కథనములో ఈ విధముగా గలదు: అమీరే ముఆవియా ఒక సందర్భములో హ్రజత్ సఅద్‌ను "అబూ తురాబ్‌ను అనగా హ్రజత్ అలీని తప్పు పట్టకుండా నిన్ను వారి ఏ విశిష్ట అడ్డుకొంటుంది?, వారిని నీవు ఎందుకు తప్పు పట్టడం లేదు?" అని ప్రశ్నించగా, అందుకు హ్రజత్ సఅద్ " ఆం హ్రజత్ సల్లల్లహు అలైహి వసల్లం హ్రజత్ అలీని గూర్చి తెల్పినటు వంటి ఆ మూడు విషయాలే నన్ను అడ్డుకుంటున్నాయి. ఒకవేళ ఆ మూడింటిలో ఏ ఒక్కటి నాలో ఉన్నచో నాకు ఎర్రని ఒంటె దొరికినంత ఆనందం లభించేది. ఆ మూడు విశిష్టతల వలన నేను వారిని అనగా హ్రజత్ అలీని ఎన్నడు తప్పు పట్టలేను. వాటిలో మొదటి విశిష్టత ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అలీని ఒక యుద్ధంలో తమ వెనుకాలే విడిచి పెట్టి వచ్చారు. అందుకు హ్రజత్ అలీ ఓ రసూలుల్లాహ్! మీరు నన్ను మహిళలు మరియు పిల్లల రక్షణ కొరకు వదిలివేయుచున్నారా? అని ప్రశ్నించగా, అందుకు

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీతో "నీకు నాతో ఉన్నటువంటి అనుబంధము మూసా మరియు హారూన్‌ల మధ్య ఉన్నటువంటి అనుబంధము వంటిది. నీవు ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేయడం లేదా?, కేవలం వ్యత్యాసమేమనగా, నీకు నా తరువాత ప్రవక్తుత్వం లభించదు. రెండవ విశిష్టత ఏమిటనగా, ఖైబర్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల అమితమైన అభిమానంను కల్గి ఉన్నటువంటి వ్యక్తికి నేను ఈ రోజు పతాకంను అందిస్తాను. పైగా ఆ వ్యక్తిని అల్లాహ్ అతని ప్రవక్త కూడ అమితముగా ప్రేమిస్తున్నాడు." అని అన్నారు. అప్పుడు మేము ఆ పతాకం మాకే లభించాలని ఆశించాము. మాలో ప్రతి ఒక్కరు కూడ ఆ పతాకం తమకే లభించాలని ఆశించారు. మేము కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల అభిమానంను కల్గి యున్నాము. కాని ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీని పిలిపించారు. ఆ పతాకంను మాలో ఎవ్వరికి ఇవ్వలేదు. హజ్రత్ అలీని పిలిపించారు. హజ్రత్ అలీ చేరుకున్నారు. కాని వారి కంట్లో ఏదో ఇబ్బంది ఉండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కంటిలో తమ ఉమ్మును రుద్ది వారికి ఇస్లాం పతాకమును అప్పగించారు. అల్లాహ్ తాలా ఆ రోజున ముసల్మానులకు విజయాన్ని చేకూర్చినాడు. ఆ తరువాత మూడవ విశిష్టతగా వారు ఈ విషయాన్ని తెల్పినారు: ఫఖుల్ తఆలౌ నదుఉ అబ్‌నాఅనా వ అబ్‌నా అకుం వ నిసా అనా వ నిసా అకుం. (ఆలే ఇమ్రాన్: 62) అనువాదం ఈ విధముగా గలదు: నీవిట్లనుము. రండి! మేము మా కుమారులను పిలిచెదము, మీరు మీ కుమారులను పిలవండి, మేము మా మహిళలను పిలిచెదము మీరు కూడ మీ మహిళలను పిలవండి. ఈ సూక్తి అవతరించిన సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ, హజ్రత్ ఫాతిమా, హజ్రత్ అసన్, హజ్రత్ హుస్సైన్‌లను పిలిపించి ఓ అల్లాహ్! వీరు నా వారసులు అని ప్రకటించారు. ఇది తిర్మిజికి చెందిన కథనము. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ అనా దారుల్ హుకమతి వ అలా బాభా, హదీస్ 3724)

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజిగారి కుమారుడు ముస్అబ్ బిన్ సఅద్‌ఇలా ఉల్లేఖించారు: నా తండ్రి మరణించు సమయంలో వారి తల నా ఒడిలో ఉండెను. నా కళ్ళలో నుండి కన్నీరు కారుచుండెను. వారు నన్ను చూశారు. నాతో ఓనా ప్రియమైన కుమారా! ఏ కారణం చేత నీవు ఏడుస్తున్నావు? అని ప్రశ్నించెను. అందుకు నేను నీ మరణం నన్ను బాధిస్తుంది. నీ తరువాత నేను నీ స్థాయిలో ఎవరిని పొందగలను? అనే బాధ నన్ను బాధిస్తుంది అని సమాధానం ఇచ్చాను. అందుకు హజ్రత్ సఅద్ ఇలా అన్నారు: నాపై ఏడవకుము. అల్లాహ్ నన్ను శిక్షించడు. నేను స్వర్గానికి వెళ్ళుతాను. ఫలాన వ్యక్తి ఇలా అన్నాడు, అలా చేశాడు. మరి ఫలాన ఫలాన వ్యక్తులు స్వర్గానికి ఎలా వెళ్ళుతారు? అని కొందరు ప్రజలు ప్రశ్నిస్తుంటారు. ఇక్కడ హజ్రత్ సఅద్ కూడ స్వర్గానికి వెళ్ళుతానని చెప్పాడు. అల్లాహ్ విశ్వాసులతో ఇలా అన్నాడు. అల్లాహ్ తలా విశ్వాసుల సత్కార్యములకు ప్రతిఫలము నిచ్చును. వారు అల్లాహ్ కొరకు చేసిన సత్కార్యముల వలన. ఇక అవిశ్వాసుల విషయానికి వచ్చినచో వారు చేసిన మంచి పనుల వలన అల్లాహ్ తాలా వారి శిక్షను తగ్గించును. వారి మంచి పనుల ప్రభావం తగ్గిపోగానే వారి శిక్ష కఠినముగా మారును. ప్రతి మానవుడు ఎవరి కోసమైతే సత్కార్యములు చేయునో అతని నుండే ప్రతిఫలములు యాచించవలెను. (అత్తాబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 108-109, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి కుమారుడు ఇలా ఉల్లేఖించారు: నేను నా తండ్రిని ఈ విధముగా అడిగాను. మీరు అన్సార్ తెగ వారితో ఇతర తెగల వారికంటే ఉత్తమముగా వ్యవహరిస్తారు ఎందుకు?. అందుకు వారు ఓ నా కుమారుడా! వారి విషయంలో నీ మనస్సులో ఏదైన చెడు ఆలోచన ఉన్నదా? అని ప్రశ్నించెను. నేను అన్సార్‌లతో వ్యవహరిస్తున్నాను. కాని నీ మనస్సులో వారిని గూర్చి ఏమైన సంకోచం ఉన్నదా? అని తన కుమారుడిని ప్రశ్నించారు. అందుకు నేను నా మనస్సులో అలాంటి ఏ ఆలోచన లేదు. కాని మీ వ్యవహారం చూసినచో నాకు ఆశ్చర్యం కల్గుతుంది అని సమాదానం ఇచ్చాను. హజ్రత్ సఅద్ ఈ విధముగా సమాధానం ఇచ్చాడు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. విశ్వాసులే అన్సార్‌లతో స్నేహం చేస్తారు, దాంబికులే వారి పట్ల ద్వేషాన్ని పెంచుకుంటారు. అందుకే నేను వారితో స్నేహ పూర్వకముగా వ్యవహరిస్తున్నాను. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 456, సఅద్ బిన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్)

జరీర్ ఇలా ఉల్లేఖించారు: ఒకసారి నేను హజ్రత్ ఉమర్ వద్ద నుండి వెళ్ళుచుండగా వారు నాతో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్‌ను గూర్చి అడుగగా, సమాధానముగా వారు " సఅద్‌కు అధికారం, శక్తి ఉన్నప్పటికి వారు అందరి కన్న ఉత్తములు. అందరి కన్న తక్కువగా కఠినముగా ఉండేవారు, ప్రజల కొరకు వారు కరుణించే మాతృ మూర్తి వంటి వారు. ప్రజల కొరకు వారు చీమలు ప్రోగు చేసుకున్నట్లుగా ప్రోగు చేసేవారు. యుద్ధ సమయంలో వారు అందరి కన్న ఎక్కువ ధైరసహసాలను ప్రదర్శించేవారు. ఖురైష్ ప్రజలలో అందరి కంటే ఎక్కువగా వీరే ప్రజలకు ఇష్టం. (అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ సంపుటి 3, పుట 64, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1995).

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ హిజ్రి 55వ సంవత్సరములో మృతి చెందారు. మృతి చెందునాటికి వారి వయస్సు 70 సంవత్సరాలకు పైబడి ఉంటుంది. కొందరి దృష్టిలో వారి వయస్సు 74 సంవత్సరాలు. మరి కొందరి దృష్టిలో వారి వయస్సు 83 సంవత్సరాలు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 110, సఅద్ బిన్ అబీ వఖాస్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్, 1990) (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 610, దారుల్ జీల్ బెహ్‌రూత్ )

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మరణించిన సంవత్సరములో కూడ భిన్నాభిప్రాయాలు గలవు. వారు హిజ్రి 51వ సంవత్సరము నుండి హిజ్రి 58వ సంవత్సరము వరకు మృతి చెందారని కథనాలు లభించును. కాని అనేకులు వారు హిజ్రి55వ సంవత్సరములో మృతి చెందినట్లుగా పేర్కొన్నారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 456, సఅద్ బిన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్)

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మృతి చెందు సమయంలో తన ఆస్తిగా రెండు లక్షల యాభై వేల దిర్హంలను వదిలి వెళ్ళారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 110, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి అఖీఖ్ అనే ప్రాంతంలో మృతి చెందారు. ఈ ప్రాంతం మదీనా నుండి 7 మైళ్ళు లేదా 10 మైళ్ళ దూరంలో ఉంటుంది. వారి జనాజును ప్రజలు భుజాలపై మోస్తూ మదీనాకు తీసుకవచ్చారని కొందరు తెల్పుచున్నారు. మస్జిద్-ఏ- నబ్వీలో వారి జనాజ నమాజ్ అప్పటి మదీనా అధికారి అయినా మర్వాన్ బిన్ హకమ్ చదువించాడు. వారి జనాజ నమాజ్‌లో హజ్రత్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుణ్య సతీమణులు కూడ పాల్గొన్నారు. వారిని జన్నతుల్ బఖీలో సమాధి చేశారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 456, సఅద్ బిన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 110, సఅద్ బిన్ అబీ

**ఇమామ్ వాఖ్యములు**

"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"

(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990) ( అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 610, దారుల్ జీల్ బెహ్రూత్ )

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి గారి జనాజ నమాజ్‌ను గూర్చి ఈ విధముగా కథనము గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ హజ్రత్ ఆయిషా రజిను ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ మృతి చెందిన సమయంలో నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణులు వారి జనాజ నమాజ్‌లో పాల్గొనుటకు మస్జిద్‌కు రావలెనని ప్రజలను కోరినారు. తద్వారా పవిత్ర సతీమణులు కూడ వారి జనాజ నమాజ్‌లో పాల్గొనవచ్చునని భావించారు. కావున మహిళలు కూడ వచ్చారు. హజ్రత్ సఅద్ జనాజను వారి గదుల ముందు ఉంచడం జరిగింది. ఫలితముగా పవిత్ర సతీమణులు కూడ జనాజ నమాజ్‌లో పాల్గొన్నారు. ఆపై సఅద్ జనాజను బాబుల్ జనాయత్ అనే ద్వారం గుండా బయటికి తీసుకవెళ్ళారు. ఆ తరువాత ప్రజలు ఈ విషయమై అనగా జనాజను మస్జిద్‌లోకి తీసుకరావడంను గూర్చి చర్చించు కుంటున్నారనే విషయం ప్రవక్త సతీమణులకు తెలిసింది. ప్రజలు వెనుకా ముందూ ఆలోచించకుండా తమకు తెలియని విషయాలను గూర్చి చర్చించుకుంటున్నారు, పైగా ఆరోపణలు చేస్తున్నారనే విషయం హజ్రత్ అయిషా రజికు తెలిసింది. అందుకు హజ్రత్ ఆయిషా రజి సమాధానమిస్తూ ఇలా అన్నారు. జనాజను మస్జిద్‌లోకి ఎందుకు తీసుక వచ్చారు? అని ప్రజలు మాపై ఆరోపణలు చేస్తున్నట్లు మాకు తెలిసింది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైల్ బిన్ బైజా గారి జనాజాను మస్జిద్‌లోకి తీసుకవచ్చి జనజా నమాజ్‌ను కూడ చదువించారు కదా అని గుర్తుచేశారు. ఇది ముస్లిం కథనం. (సహి ముస్లిం కితాబుల్ జనాయిజ్, బాబ్ స్వలాత్ అలా జనాజతు ఫిల్ మస్జిద్ 973)(అత్తబ్ఖాతుల్ లిబ్నే సఅద్ సంపుటి 3, పుట 109, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్1990).

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మృతి చెందు సమయంలో ఇలా వసియ్యత్ చేశారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధిని ఇటుకలతో పటిష్టముగా నిర్మించినట్లుగా నా సమాధిని కూడ పటిష్టముగా నిర్మించగలరు. ఇది కూడ ముస్లిం కథనమే. (సహి ముస్లిం, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఫిల్ లహద్ వ న్నసబ్ లిలబ్ని అలల్ మయ్యితి 966).

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ముహాజిర్ పురుషులలో అందరి కంటే చివరిలో మృతి చెందారు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ తమ మరణ సమయంలో ఒక చొక్కాను తీసి దానినే తన శవ వస్త్రముగా తోడిగించమని కోరారు. అందుకు వారు కారణంను తెల్పుచూ "నేను ఈ చొక్కాను వేసుకొనియే బదర్ యుద్ధంలో పాల్గొన్నాను. కావున నేను ఆచొక్కాను ఈ రోజు కోసమే ఇన్ని రోజులు దాచి పెట్టుతూ వచ్చాను" అని అన్నారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 456, సఅద్ బిన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్).

రాజకుమారులు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు:

హజ్రత్ ఉమర్ రజి కాలంలో పించనులు ప్రారంభించినప్పుడు బద్రి అనుచరుల కొరకు ఒక ప్రత్యేక స్థాయి మేరకు పించనులను ప్రారంభించారు. బద్రి అనుచరులు కూడ బదర్ యుద్ధంలో పాల్గొనుటను గర్వముగా చెప్పుకునేవారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమర్శనకారి విలియం ముయూర్ కూడ ఈ విషయాన్ని ఈ విధముగా వ్రాసారు:

"బద్రి అనుచరులు ఇస్లామీయ సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కల్గి ఉండేవారు. సఅద్ బిన్ అబీ వఖాస్ రజి 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందుతున్నప్పుడు "తాను బదర్ యుద్ధంలో వేసుకున్న చొక్కాను తీసుక రమ్మని, దానిని ఈ రోజు కొరకే దాచి ఉంచానని" కోరినారు. ఈ సఅద్ అనుచరుడు బదర్ సమయంలో నిండు యవ్వనంలో ఉన్నాడు. వీరి హస్తాలపైనె తరువాత కాలంలో ఈరాన్ జయించబడింది. ఆపై వీరు కూఫా పట్టణానికి పునాదులు వేశారు, ఇరాక్‌కు గవర్నర్‌గా కూడ సేవలందించారు. కాని ఆ గౌరవాలన్నియు బదర్ యుద్ధంలో పాల్గొన్న గౌరవం ముందు వారి దృష్టిలో చాలా చిన్నవి అని తెలిసింది. బదర్ యుద్ధంలో వేసుకున్న చొక్కానే వారు అన్ని రకాల ఆడంభరమైన దుస్తువుల కన్న గొప్పదిగా భావించారు. ఆ చొక్కాలోనే తనను చుట్టి సమాధి చేయాలనేదే వారి చివరి కోరిక."

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 373)

పై కథనాలలో తెల్పినట్లుగా వారు ఖసర్-ఏ-సఅద్‌ను నిర్మించారు కదా! అనే ప్రశ్న ఒకవేళ ఎవరికైన వచ్చినచో అందుకు సమాధానం వారు చివరి క్షణాలలో అందరికి దూరంగా జీవించారని, మరల వారు కేవలం బదర్‌లో వేసుకున్న చొక్కానే అమితంగా ఇష్టపడేవారనే విషయమే అందుకు సమాధానము. ఇంతకు ముందు కూడ వారు దూరంగా జీవితం గడిపేవారు. ఇదే వారి సాధారణ జీవితానికి నిదర్శనం.

హజ్రత్ సఅద్ రజి ఇలా తెల్పినారు: నేను బదర్ యుద్ధంలో పాల్గొన్నాను. ఆ సమయంలో కేవలం నాకు ఒకే ఒక కుమార్తె గలదు. ఇతర కథనాల ద్వారా కూడ తెలియునదేమనగా వారు హజ్జతుల్ విధాలో పాల్గొనే సమయానికి కూడ వారికి ఒకే కూతురు ఉన్నది. ఆ తరువాత కాలంలో వారిపై అల్లాహ్ తాలా ఎంతగా కరుణించాదనగా వారికి అనేక మంది సంతానం కల్గింది. హజ్రత్ సఅద్ రజి అనేక సందర్భాలలో 9 వివాహాలు చేసుకున్నాడు. అల్లాహ్ తాలావారికి 34 మంది పిల్లలను అనుగ్రహించాడు. వారిలో 17మంది కుమారులు కాగా, 17 మంది కుమార్తెలు. (రోషన్ సితారే, సంపుటి 2, పుట 98-99) (అల్ అసాబ ఫిత్తమీజ్ సంపుటి 5, పుట 219, ఉమర్ బిన్ సఅద్ బిన్ అబీ వఖాస్ , ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ప్రస్తావనం ముగిసినది. ఇన్షా అల్లాహ్ తరువాత జుమాలో మరొక అనుచరుడి ప్రస్తావన చేయబడును.

నేడు నేను నమాజ్ తర్వాత కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివించెదను. మొదటి జనాజ గౌ॥ సఫ్దర్ అలీ గుజ్జర్ గారిది. వీరు మస్జిద్ ఫజల్‌లోని ఆతిథ్య విభాగములో ఐచ్ఛికంగా సేవలు అందించేవారు. కొన్ని రోజులు వీరు ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత జూలై 25వ తేదీన 79 సంవత్సరాల వయస్సులో గుండె నొప్పితో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము వయస్యిత్ చేసినారు. సుమారు 30 సంవత్సరముల వరకు ఆతిథ్య విభాగములో ఉచిత సేవకునిగా సేవలు చేయు అనుగ్రహము పొందారు. వీరు చివరి శ్వాస వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథులు, ఉద్యోగులు, జమాఅత్ సభ్యులకు సాటి లేని సేవలందిస్తు ఆతిథ్యమిచ్చు అనుగ్రహము పొందారు. అంతేగాక సుదీర్ఘ కాలము వరకు అల్ ఫజల్ ఇంటర్నేషనల్, అఖ్బారె అహ్మదియ్య ప్యాకింగ్, పోస్టింగ్‌లో కూడ సేవలందించు అనుగ్రహము పొందారు. చాలా సుదీర్ఘ కాలము వరకు వారి అసైలమ్ వాజ్యము నడిచినది. చాలా కాలము తర్వాత వారి అసైలమ్ వాజ్యము పాస్ అయిన తర్వాత వారి కుటుంబము ఇంగ్లాండ్ రావడానికి మార్గము సుగమం అయినపప్పుడు వారు అల్లాహ్ తఆలాకు చాలా కృతజ్ఞతలు తెలుపు కున్నారు. ఇంత సుదీర్ఘ కాలము తాను ఒక్కడినే వుండ వలసి వచ్చినదని ఎన్నడు ఫిర్యాదు చేయలేదు. వీరు ఖిలాఫత్ పట్ల అమితాసక్తిని కలిగి ఉండేవారు. ఎల్లప్పుడు ఇదే ఆస్థానమునకు అంకితమై వుండిరి. వీరు ఎంతగా అంకితమై పోయారనగా ఇతరులకు వీరొక ఆదర్శముగా నిలిచిపోయారు. జమాఅత్ సభ్యులు, తమ బంధువులతో ఎంతో ప్రేమానురాగము, మర్యాదగా వ్యవహరించేవారు. ఎన్నో దుఆలు చేసేవారు, నమాజులకు కంకణబద్ధులు, సేవకులు, అందరికి ఇష్టమైన, వినమ్రత స్వభావము కలిగి వుండేవారు. పంజాబీ భాష కవులు కూడ. తమ మధురమైన స్వరము వలన జమాఅత్ సభ్యులలో చాలా ఆదరణ పొందారు. జల్సా సాలానా సందర్భమున ప్రజా సమూహములలో నజమ్ పాడడం వలన చాలా అభిమానము పొందేవారు. మృతులు లాహోర్‌లోని ప్రఖ్యాత జమాఅత్ హాందూ గుజ్జర్ నివాసులు. వీరు తమ జ్ఞాపకార్థం భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలను వీడినారు.

గౌ॥ అతావుల్ ముజీబ్ రాషిద్ గారిట్లు వ్రాశారు. సఫ్దర్ అలీ గారు ఎంతో వినయ స్వభావికులు, నిస్వార్థముగా జమాఅత్ సేవలు నిర్విరామంగా

చేసేవారు. వీరిలో మూడు అసాధారణ విశిష్టతలుండేవి. ఇవి నా హృదయములో వారి గౌరవమును పెంచెను. మొదటిది అల్లాహ్‌కు చాలా కృతజ్ఞతలు తెలిపేవారు. పరిమిత వనరులున్నను మాట మాటకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపేవారు. రెండవది వర్తమాన ఖలీఫా, ఖిలాఫత్ పట్ల మనస్సు నిండా ప్రేమను కల్గి ఉండేవారు. నాకు గుర్తున్నంత వరకు సంక్షిప్త భేటిలో కూడ వారు ఖిలాఫత్ పట్ల అభిమానము తెలుపని సందర్భము లేదు. మూడవది ధార్మిక సేవ. వారు మనస్ఫూర్తిగా సేవలందించేవారు, దీనిని సత్కారముగా భావించేవారు.

వారి కుమార్తె తహ్‌సీన్ గారిట్లు వ్రాశారు. జీవితములోని ప్రతి క్షణములో వారు ఇతరులకు సుఖము అందించారు. వారి పరిచయస్తుడు లేదా మస్జిద్‌లో ఎవరికైనా ఇబ్బంది కలిగినచో వారు ఇంటికి వచ్చి అతని పేరు చెప్పి దుఆ చేయాలని చెప్పేవారు. ఏది ఏమైనప్పటికి అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపేవారు. ఇతరులతో సత్కారము చేసి నాకు సత్కారము చేయుటకు అవకాశమిచ్చారని అతనికి కృతజ్ఞతలు తెలిపేవారు. ఇంకా వారిట్లనేవారు. మీరిద్దరు అక్కా చెల్లిలు నాకు ప్రియమైనవారు. ఎందుకనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. కుమార్తెలను గౌరవించిన వాడు స్వర్గములో నా వెంట వుండును. వారింకా ఇట్లనిరి. వారు మమ్ములను చాలా ప్రేమించేవారు, ఎంతో గౌరవించేవారు. రెండవ కుమార్తె రజ్యా గారిట్లనిరి. మా తండ్రి ఎల్లప్పుడు ఖిలాఫత్ పట్ల విధేయతను, ప్రేమను కల్గి ఉండాలని మాకు చెప్పేవారు. ఖిలాపత్ పట్ల ప్రేమ విషయములో వారు స్వయంగా గొప్ప ఆదర్శముగా నిలిచేవారు. వారిని పరామర్శించుటకు వచ్చే ప్రతి ఒక్కరు మమ్ములనే ఎక్కువ అభిమానిస్తారని భావించేవారు. కాని వారు అందరిని అభిమానించేవారు. మస్జిద్‌లో సమీపులతోనే వారు సంప్రదింపులు జరిపేవారని మేము భావించేవారము. కాని వారు కుటుంబములో ఒక భాగముగా వుండిరని ప్రతి ఒక్కరు అంటున్నారు. దూరము నుండే ప్రజల పనులు చక్కదిద్దేవారు. అందుకే ప్రజలు వారితో మమేకమైపోయేవారు. వారి సేవ వల్లనే ప్రజలు వారితో ఇలా ప్రేమను వ్యక్తపరిచారు. వారి గురించి నాకు కూడ చాలా మంది ఉత్తరములు వ్రాశారు. ప్రతి ఒక్కరికి వారితో స్వంత ఆదరాభిమానముల సంబంధము వుండెనని ప్రతి ఉత్తరముతో తెలుస్తున్నది. ఈ విధంగా అన్ని సమాజములలో అందరి ఆదరాభిమానములు పొందే వారు చాలా తక్కువే వుంటారు. వారి ప్రతి సమూహములో వారి మాటల కేంద్ర బిందువు ఖిలాఫత్ లేదా ఖిలాఫత్‌తో సంబంధమున్న విషయమే వుండేదని ప్రతి ఒక్కరు వ్రాశారు. అల్లాహ్ తఆలా వారికి తన ప్రియులలో స్థానము కల్పించుగాక! వారి సత్కార్యములకు, వారి దుఆలకు వారి పిల్లలను అల్లాహ్ తఆలా వారసులుగా చేయుగాక! వారి భార్యకు కూడ ఆరోగ్యము ప్రసాదించుగాక! సహనము, మనశ్శాంతి అనుగ్రహించుగాక! వారి భార్య కూడ చాలా కాలము నుండి అనారోగ్యముతో బాధపడుతున్నారు. వారికి కూడ వారు చాలా కాలము నుండి ఎంతో వినమ్రత, ప్రేమతో సేవ చేశారు. తమ బాధ్యతలు, కర్తవ్యములతో సేవలందించారు. వారు దారుజ్జియాఫత్ అనగా సత్రములో కూడ వారు సేవలందించేవారు. వారిలో ఒక జీవిత సమర్పితుని కంటే ఎక్కువ స్ఫూర్తి వుండెను. దీనికి తోడు తమ కుటుంబ బాధ్యతలు కూడ నిర్వర్తించారు. భాష తెలియకున్నను తమ ఇరుగు పొరుగు ఆంగ్లేయులకు కూడ సేవలందించారు. వారితో కూడ సత్సంబంధములుండూవి. వారు కూడ వీరిని చాలా పొగిడినారు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక!

రెండవ జనాజ గౌ॥ ఇఫ్ఫత్ నసీర్ గారిది. గౌ॥ ప్రొఫెసర్ నసీర్ అహ్మద్ ఖాన్ గారి సతీమణి. మే 3వ తేదీన 90 సంవత్సరముల వయసులో గుండె ఆగిపోవడంతో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వివాహము 1951 సం॥లో కీ॥ శే॥ ప్రొఫెసర్ డాక్టర్ నసీర్ అహ్మద్ ఖాన్ గారితో జరిగినది. వీరి సంతానములో వీరి కెమార్తె ఆయిషా నసీర్ గారున్నారు. వీరు డాక్టర్ ఇనాయతుల్లాహ్ మంగ్ల అమెరికా గారి భార్య. కుమారులలో జహీర్ అహ్మద్ ఖాన్, డాక్టర్ మునీర్ అహ్మద్ ఖాన్ గారలున్నారు. వీరి ఈ ఇద్దరు కుమారులు మసీహ్ మౌవూద్ వంశములో వివాహము చేసుకున్నారు. వీరి ఒక మనుమడు నసీర్ అహ్మద్ ఖాన్ జీవిత సమర్పితులు. ప్రస్తుతం వీరు ఎంతో మంచిగా ఎమ్.టి.ఏ.లోని ట్రాన్స్‌మిషన్ విభాగములో సేవలందిస్తున్నారు. ఇక్కడ చాలా ఉన్నత విద్య అభ్యసించారు. అనంతరం తమ జీవితమును సమర్పించారు. అల్లాహ్ తఆలా వీరిని కూడ వీరి దుఆలకు వారసులుగా చేయుగాక!

వీరి కుమారులు ఇట్లు వ్రాస్తున్నారు. మేము చిన్నప్పుడు తల్లి దగ్గరే నిద్ర పోయేవారము. రాత్రి తరచుగా మేము నిద్ర లేచేవారము. అప్పుడు ఆమె తహజ్జుద్ నమాజులో రోధిస్తు దుఆలు చేసేవారు. ఈ విషయము వారి కుమార్తె కూడ వ్రాశారు. ప్రతి రోజు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించేవారు. పిల్లలమైన మేము ఉదయం పఠనము చేసిన తర్వాతనే పాఠశాలకు వెళ్లాలి. లేనిచో వెళ్లే అనుమతి లేదు. వీరు లాహోర్‌లో కూడ వుండిరి. 6వ దశకంలో అక్కడ వీరు మాడల్ టౌన్‌లో జనరల్ సెక్రెటరి లజ్నగా సేవలందించారు. 28 సంవత్సరములు సదర్ లజ్న దారున్నస్ర్ ఘర్బీగా సేవలందించారు. అప్పుడు వనరులు కూడ చాలా తక్కువే వుండేవి. వీధులు చాలా దూరములో వుండెను. వాహనములు కూడ లేకుండెను. దారున్నస్ర్ వీధి నదీ వరకు వ్యాపించి వుండెను. అక్కడి వరకు స్వయముగా నడుచుకుంటూ వెళ్లేవారు. తమ అహ్మదియేతర బంధువులు, బలహీన అహ్మదీయులకు ఉత్తరములు వ్రాయాలని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ పిలుపునిచ్చినప్పుడు వీరు కూడ తమ బంధువులకు అత్యధికంగా ఉత్తరములు వ్రాశారు. ఏదో ఒక సాకుతో తమ నిరుపేద చిరంజీవులు, వీధిలో వున్న వారికి సహాయము చేసేవారు. ప్రత్యేకంగా రమజాన్ రోజులలో తప్పక వారికి ఏదేని వస్తువులు పంపించేవారు. ప్రజలను ఐకమత్యముగా వుంచాలని, విభేదాలు రాకూడదని వారు ఎల్లప్పుడు కృషి చేసేవారు. వారి కుమార్తె ఆయిషా గారిట్లు వ్రాశారు. ఒక జీవిత సమర్పితునితో కలిసి ఎంతో సంతోషముగా జీవితము గడిపారు. మన బోధనలు, శిక్షణకు తమ మొదటి కర్తవ్యముగా భావించేవారు. దీనికి తోడు దుఆలు అధికంగా చేసేవారు. అల్లాహ్ తఆలా వారిని కరుణించి, క్షమించుగాక! వారి సత్సంకల్పములను అల్లాహ్ తఆలా పూర్తి చేయుగాక!, వారి సంతానము, తరాలను వారి దుఆలకు వారసులుగా చేయుగాక!

మరో జనాజ జమాఅత్ సేవకులైన జనరల్ సెక్రెటరి ఇంగ్లాండ్ కార్యాలయము గౌ॥ అబ్దుర్రహీమ్ సాఖీ గారిది. మార్చి 31వ తేదీన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసి వుండిరి. 31 డిసంబర్ 1934 తేదీన భారత దేశములోని నాభా ప్రభుత్వ ప్రాంతములోని రాయోపూర్ గ్రామములో జన్మించారు. వారి తండ్రి పేరు రహ్మత్ అలీ. వారి వంశములో వారి తండ్రి గారి పెద్దనాన్న అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు చౌధ్రి కరీమ్ బఖ్ష్ నంబర్‌దార్ గారి ద్వారా అహ్మదియ్యత్ ప్రవేశించినది. కీ॥ శే॥ అబ్దుర్రహీమ్ సాఖీ గారి తండ్రి చిన్నమ్మ, పెద్దనాన్న కుమార్తె రహీమ్ బీబి గారు అనుచరురాలు. అనగా మౌల్వీ ఖుద్రతుల్లాహ్ సన్నూరి గారి సతీమణి. ఆమె వీరికి అత్తమ్మ అయ్యేవారు. కీ॥ శే॥ సాఖీ గారు 1958 సం॥ నుండి 1968 వరకు సుమారు 10 సంవత్సరములు ఆర్థిక కార్యదర్శి, ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య తఖ్త్ హజారహ్‌గా సేవలందించు అనుగ్రహము పొందారు. దేశ విభజన తర్వాత వీరు తఖ్త్ హజారహ్ వచ్చి వుండిపోయారు. అనంతరం 1968 సం॥లో అహ్మదియ్య జమాఅత్ తఖ్త్ హజారహ్‌కు అమీర్‌గా నియమితులైరి. జూలై 1974 వరకు జమాఅత్ అమీర్‌గా సేవలందించు అనుగ్రహము పొందారు. 13 జూలై 1974 తేదీన తఖ్త్ హజారహ్‌లోని అహ్మదియేతరుల విద్వేషకుల సమూహము అక్కడి చుట్టు ప్రక్కల ప్రాంతాలలో గుండాలను, అహ్మదియ్య సంస్థ వ్యతిరేకులను ప్రోగు చేసి పెద్ద ఎత్తున అహ్మదీయులకు విరుద్ధముగా అల్లర్లు చేయించడం మొదలు పెట్టిరి. మస్జిద్‌లోని ఒక భాగమును దహనం చేసి దానిని వశపరచుకొనిరి. అతిథి గృహమును పూర్తిగా కాల్చి వేసిరి. సాఖీ గారి కిరాణ దుకాణముండెను. దానిని కూడ దోచుకొని దహనం చేసిరి. వారికి మరో బట్టల దుకాణము కూడ వుండెను. దానిని కూడ స్వాధీనము చేసుకొనిరి. గృహములను దహనం చేసిరి. వీరు కూడ లోపలే వున్నందున పొగ సెగకు స్పృహ కోల్పోయిరి. స్పృహ లేకుండా వున్నప్పుడే గుండాలు వీరిని ఎత్తుకొని మస్జిద్‌లోకి తీసుకెళ్లిరి. నేను ఇస్లాం

స్వీకరించాను, పశ్చత్తాపపడినాను అని లౌడ్ స్పీకర్‌లో ప్రకటన చేసిరి. తద్వారా ఇతరులు అహ్మదీయులు కూడ జమాఅత్‌ను వీడాలని వారలా చేసిరి. వారికి స్పృహ వచ్చినప్పుడు బర్ఛీల, పదునైన కర్రల మధ్య వున్నట్లు వారు చూచిరి. ఈ దృశ్యము వారిని చాలా ప్రభావితం చేసెను. అనంతరం వారిని వారి పిల్లలు ఏదో విధంగా లాహౌర్ ఒక బంధవుని ఇంటికి పంపించారు. అక్కడ వీరికి చికిత్స చేయబడెను. లాహౌర్‌లోనే వీరు నివాసముంటూ మరో వ్యాప్యారము ప్రారంభించారు. తమ బంధువు ప్రక్క ఇంట్లో నమాజ్ సెంటర్ మొదలు పెట్టిరి. సామూహిక నమాజుల వైపు సూచించబడెను. చిన్నా పెద్దలకు అనగా వందలాది మందికి పవిత్ర ఖుర్ఆన్ నేర్పించారు.

మరల నవంబర్ 2000 సం॥లో వీరు ప్రస్థానము చేసి ఇక్కడికి లండన్ వచ్చేశారు. అనంతరం 2020 సం॥ వరకు ఇంగ్లాండ్ కార్యాలయములో జాతీయ జనరల్ సెక్రటరీగా ఉచితంగా క్రమం తప్పకుండా సేవలందించారు. జీవిత సమర్పితుల కంటే ఎక్కువ సమయ పాలనను పాటించేవారు. ముందుగానే కార్యాలయానికి చేరుకునేవారు. ఎప్పుడైనా కొన్ని సార్లు ఆలస్యము అయినచో ఎవరు తన కొరకు నిరీక్షించకూడదని అల్పాహారం తీసుకోకుండానే కార్యాలయానికి చేరుకునేవారు. ప్రతి రోజు పవిత్ర ఖుర్ఆన్‌లోని మూడు పారాలను పఠించేవారని వారి పిల్లలు తెలిపారు. ఖిలాఫత్ పట్ల అమితాభిమానము, విశ్వాసము కలిగి వుండిరి. ఎల్లప్పుడు ఖిలాఫత్‌తో ముడిపడి వుండాలని, వర్తమాన ఖలీఫాను గౌరవించాలని, విశ్వసనీయతతో చూడాలని, సంపూర్ణ విధేయత వహించాలని పిల్లలకు సదా ఉపదేశములు చేసేవారు. జీవిత సమర్పితులను మనస్ఫూర్తిగా గౌరవించేవారు. వారితో ప్రేమానురాగాలతో వ్యవహరించేవారు. సుమారు 60 సం॥ల కంటే ఎక్కువ ఉచితంగా ధార్మిక సేవలందించు అనుగ్రహము వారికి లభించినది. వారి కుమారులు మహ్‌మూద్ అహ్మద్ గారు కోలీరోడ్స్ సదర్ జమాఅత్‌గా కూడ వున్నారు. మృతుడు తన జ్ఞాపకార్థరం భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలను వీడినారు. అల్లాహ్ తఆలా మృతుని స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సంతానము కూడ వారి సత్కార్యములను నెరవేర్చుగాక!

నేను చదివించే మరో జనాజ సయీద్ అహ్మద్ సెహ్‌గల్ గారిది. వీరు మన వి.ఎన్. కార్యాలయములోని డిస్పేచ్‌లో ఉచితంగా సేవలందించేవారు. వీరు ఏప్రిల్ 12వ తేదీన 90 సం॥ల వయసులో మృతి చెందారు. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలను తన జ్ఞాపకార్థం వీడినారు. వీరి బాల్యము ఖాదియాన్‌లో గడిచినది. ప్రాథమిక విద్య కూడ అక్కడే పొందారు. చాలా సుదీర్ఘ కాలము వరకు ఇక్కడ ప్రైవేట్ సెక్రటరీ కార్యాలయములో డిస్పేచ్ విభాగములో ఉచిత సేవలందించారు. చాలా ఉన్నత విద్యావంతులు. విద్యా ప్రేమికులుగా వుండిరి. ప్రాపంచిక విద్యతో పాటు పవిత్ర ఖుర్ఆన్, జమాఅత్ ధార్మిక అంశముల పట్ల కూడ మంచి అవగాహన వుండెను. నమాజులను క్రమం తప్పకుండా సలుపేవారు. ఖిలాఫత్ పట్ల అమితాభిమాని. చాలా నిరాడంబరత, మంచితనానికి మారు పేరుగా వుండిరి. తమ ప్రాంతములో అందరి అభిమానము పొందిరి. ఎప్పుడు కలిసినా ఎంతో వినయంతో కలిసినట్లు నేను చూశాను. వారి సంతానము కూడ ఇదే విధంగా జమాఅత్‌తో కలిసి వుండాలని వారెంతో కలత చెందేవారు. అస్లమ్ ఖాలిద్ గారిట్లు వ్రాశారు. వారొక ప్రత్యేక విద్యా స్వభావము కలిగి వుండిరి. తరచుగా మధ్యాహ్న భోజన వేలలో వివిధ అంశముల గురించి విపులముగా చర్చలు జరిపేవారు. విశిష్టంగా క్రైస్తవము, యూదుల గురించి మంచి లోతైన జ్ఞానము వుండెను. మన కార్యాలయములోని ఉద్యోగి బషీర్ గారిట్లు వ్రాశారు. చివరి వయసులో జమాఅత్ సేవ చేయాలని వారికి కోరిక కలిగెను. వారొకసారి ఇట్లు తెలిపిరి. నేను ఒకసారి ఏదో పని నిమిత్తం మస్జిద్‌నకు వస్తుండగా తల తిరిగి పడిపోయాను. గాయము కూడ తగిలెను. చాలా దూరము నుండి నడచుకొంటూ కార్యాలయానికి రావలసి వుండెను. అయినను సేవ చేయు అవకాశము చేజారి పోకూడదని తప్పక వచ్చేవారు. రాక పోకలకు ఇబ్బంది కలుగకూడదని తమ పెద్ద గృహము విక్రయించి మస్జిద్ దగ్గర ఫ్లాట్ తీసుకొనిరి.

అల్లాహ్ తఆలా మృతుణ్ణి క్షమించి కరుణించుగాక! వారి సంతానము పట్ల వారి దుఆలు ఆమోదించబడుగాక!.

అంతేగాకా వారిహృదయాలలో దైవభక్తిని తానే స్వయముగా పుట్టించును. అప్పుడు ఆ వ్యక్తి కోరికలన్నింటి వదులుకోని దేవుని సన్నిధిలో మోకరిల్లును. ఈ విధముగా అతని ప్రేమ, ఆభిమానాలు కేవలం దేవునికే పరిమితమవుతాయి. అప్పుడు దేవుని ప్రీతి కిరణం అతని హృదయంపై పడుతుంది. ఆ కిరణం ప్రేమాభిమానాలకు కావలసిన పూర్తి స్థాయి శక్తి, సామార్థ్యలతో తన వైపు ఆకర్శించుకొంటుంది. అప్పుడు అతడు తన మనోవాంచలపై ఆధిక్యమును సాధించును. అతని సహాయ, సహకారముల కోసం అల్లాహ్ తాలా అన్ని కోణాల నుండి దైవ మహాత్యములను చిహ్నాలుగా బహిర్గతమొనర్చును. (హఖీ ఖతుల్ వహి, పుట 66)

ఈ ప్రపంచములో మానవ జాతికి మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. ఆదమ్ సంతానమంతటికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరే ప్రవక్త, ఏ సిఫారిస్సు చేయువాడు లేడు. కావున నీవు ఆ గౌరవ నీయుడైన, ప్రఖ్యాతిగాంచిన ప్రవక్తతో స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను కల్గి యుండుము. అతనిపై మరేవరికి ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశముపై మోక్షపరుడిగా వ్రాయబడుదువు. మోక్షమనునది మరణించిన తరువాత లభించునది కాదని గుర్తుంచుకొనుము. స్వచ్ఛమైన మోక్షం ఈ ప్రపంచములోనే తన వెలుగును ప్రదర్శించును. మోక్షపరుడు ఎవరు?. దేవుడు ఉన్నాడని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని మరియు మానవుల మధ్య మధ్యవర్తి, సిఫారిస్సు చేయువాడని, అంతేగాకా ఆకాశం క్రింద వారికి సమానులైన మరే ప్రవక్త లేడని, పవిత్ర ఖుర్ఆన్‌కు ప్రతీకగా నిలుచు మరే గ్రంథము ఈ నేలపై లేదని విశ్వసించువాడు. ఎవరిని కూడ శాశ్వతముగా అల్లాహ్ తాల సజీవముగా ఉండాలని కోరుకోలేదు. కాని ఈ గౌరవ ప్రధమైన ప్రవక్తను శాశ్వతముగా సజీవముగా ఉంచాలని కోరుకున్నాడు. ( కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13-14) .

నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్ఠితో చూస్తూంటాను, ఈ అరబ్బి ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను. అనుగ్రహాములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి ఘనతను స్వీకరించకుండానే ఏవరైన ఏదైన ఘనతను గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అన్ని రకాల ఘనతలు వారికి మాత్రమే ప్రత్యేకించబడినాయి. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి నుండి ఆ సంపధను పొందనివారు సదా దురదృష్ఠవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే మనము స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ అంగీకరించనిచో మనము ఆ అదృష్ఠమును తిరస్కరించినవారము అగుదుము. అంతర్యామి అయిన పరమాత్ముని ఆనవాళ్ళను కూడ మనము ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే తెలుసుకొంటిమి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్

POSTAL REG NO GDP-38/2020-2022, **Vol. 5. Thursday, 17 SEP2020 Issue No. 38.**

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

(గత సంచిక తరువాత)

హజ్రత్ అబూహురైర (ర) కథనం ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: విశ్వాసులలో విశ్వాసం ప్రకారం అందరికన్న గొప్ప విశ్వాసుడు ఉన్నత సులక్షణాలు గలవారు. మీలో ప్రవర్తనల రీత్యా గొప్ప వారెవరనగా, తమ భార్యలతో ఉన్నతముగా, ఆదర్శవంతముగా వ్యవహరించు వారు. (తిర్మిజి, కితాబు న్నిఖాహ్, బాబ్ హఖ్ఖుల్ ఇమ్రఅతు అలా జౌజిఆ)

ఒకవేళ భార్య విశ్వాసంతో, విధేయతతో భర్త కుటుంబమును చక్కదిద్దుచూ, వారి సంతానానికి సరైన శిక్షణ నిచ్చినచో అట్టి భర్తలతో సమానముగా భార్యలు కూడ పుణ్యఫలములో భాగం పొందవచ్చును. హదీస్‌లో ఈ విధముగా గలదు. ఒకసారి అస్మ బింతు యజిద్ అన్సారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు మహిళల ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చి ఇట్లు విన్నవించిరి: హుజూర్ మా తల్లి దండ్రులు మీ సేవకులగుదురు గాకా!, నేను మహిళల తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ మీ వద్దకు వచ్చాను. అల్లాహ్ తాలా మిమ్ములను స్త్రీ, పురుషులకు న్యాయం చేయడం కోసం అవతరించెను. మహిళలమైన మేము కేవలం గృహాలకే పరిమితమైనాము. కాని పురుషులు మాత్రం సామూహికముగా నమాజ్‌లు, జుమాఅలు సల్పుచూ ఇతర ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. జనాజ నమాజ్ సల్పుతారు, ఒక హజ్ తరువాత మరొక హజ్ చేస్తారు. అన్నింటిని మించి అల్లాహ్ తాలా మార్గములో జిహాద్ చేస్తారు. ఎప్పుడైనా మీలో ఎవరైనా హజ్‌కు వెళ్ళిన, జిహాద్‌కు వెళ్ళిన మేము మీ పిల్లలను, మీ ఆస్థిని కాపాడుకుంటు ఇంటి వద్దే ఉంటాము. దూదితో నూలు ప్రోగు తీసి, దుస్తువులు కుట్టుతాము, మీ పిల్లల ఆలనా, పాలానా చూస్తూ వారికి విద్యా బుద్దులు నేర్పుతాము. ఈ విధముగా పురుషులు వారి కర్తవ్యములను నెరవేర్చుతారు, మేము మా బాధ్యతలను నెరవేర్చుతాము. అలాంటప్పుడు మేము కూడ పురుషులతో సమానంగా ప్రతిఫలమును పొందగలమా?. అస్మా అర్జిని ఆలకించిన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాల వైపు తిరిగి చూస్తూ ఈ మహిళ కన్న గొప్పగా, స్పష్టముగా తమ సమస్యలను, తమ వ్యాజ్యమును మహిళల తరుపున విన్నవించువారు ఏవరైనా ఉన్నారా? అని ప్రశ్నించిరి. అందుకు అనుచర వర్గం హుజూర్ ఇంత స్పష్టముగా, గొప్పగా తమ వ్యాజ్యము వినిపించగలదని మేము కూడ ఊహించలేదని సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత హుజూర్ (స) అస్మా వైపు ముఖము త్రిపుచూ, ఓ మహిళా! బాగా గుర్తుంచుకో! ఎవరి ప్రాతినిధ్యం వహిస్తూ ఇక్కడికి వచ్చావో వారికి ఈ విషయమును తెలియజేయుము. తన బాధ్యతను నిర్వర్తించడం వలన ఎంత ప్రతిఫలం భర్తకు లభించునో, భర్త కుటుంబమును చక్కదిద్దుతూ, సగౌరవముగా చూసుకునే భార్యకు కూడ అంతే ప్రతిఫలము లభించును.
(ఉసదుల్ ఘాభతు ఫిల్ మాఅరుఫతి స్సఆబతి, సంపుటి 5, పుట 399. & అల్ అస్తియాబు ఫిల్ మారుఫతిల్ అస్సహాబి సంపుటి 2, పుట 726).

హజ్రత్ అబూహురైర (ర) కథనం ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: మహిళల శ్రేయస్సును, వారి క్షేమమును గూర్చి జాగ్రతలు పాటించుము. ఎందుకనగా మహిళలు ప్రక్క టెముకలతో సృష్టించబడ్డారు. అనగా వారిలో కూడ స్వాభావికముగా వంకర గుణము గలదు. ప్రక్క టెముకల పై భాగం చాలా వంకరగా ఉండును. కావున ఒకవేళ మీరు వాటిని సరిచేయుటకు ప్రయత్నించినచో అవి విరిగిపోవును. ఒకవేళ మీరు వాటిని యధావిధిగా వదిలి వేసినచో వాటి నుండి ప్రయోజనం పొందవచ్చును. కావున అదే విధముగా మీరు కూడ మహిళలతో వ్యవహరించగలరు. ఈ విషయంలో మీరు నా మాటను ఆలకించుము. (బుఖారి, కితాబుల్ అన్బియా, బాబ్ ఖల్క్ ఆదమ)

హజ్రత్ అబూహురైర (ర) కథనం ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: ఒక విశ్వాసుడు తన విశ్వాసురాలైన భార్యను కోపగించుకోకూడదు, ద్వేషించరాదు. ఒకవేళ ఏదేని ఆమే ఒక ప్రవర్తన అతనికి అయిష్టం కల్గించినచో ఆమే మరొక ప్రవర్తన అతనిలో అభిమానంను కల్గించవచ్చును. ( అనగా భార్య ప్రవర్తనలు కొన్ని నచ్చకపోయినను, ఆమేలో భర్తకు నచ్చే ఎన్నో ప్రవర్తనలు ఉండవచ్చును. కావున అలాంటి ప్రవర్తనల వైపే అధికముగా శ్రద్ధ చూపగలరు.)

(ముస్లిం, కితాబు న్నిఖాహ్, బాబ్ అల్ వసియ్యత్ బిన్నిసా)

హజ్రత్ ముఆవియా బిన్ హైదా (ర) కథనం ప్రకారం, నేను (హజ్రత్ ముఆవియా) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇట్లు ప్రశ్నించితిని, ఓ దైవ ప్రవక్త!, భార్యకు చెందిన ఏమేమి హక్కులు భర్తపై గలవు?. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానం ఇచ్చిరి: నీవు తిను పదార్థములను నీ భార్యకు తినుపించుము, నీవు ధరించు దుస్తువులకు సమానమైన దుస్తువులను నీ భార్యకు కొనిపెట్టుము, ఆమే ముఖముపై కొట్టకుము, ఆమేను అంద విహీనముగా మార్చకుము, ఒకవేళ నీవు ఆమేతో దూరముండ దలచినచో అది కూడ గృహములో ఉంటూనే దూర ముండుము, గాని బయటకు వెళ్ళగొట్టకుము. (అబూ దావూద్, కితాబు న్నిఖాహ్, బాబ్ ఫి హక్కుల్ ఇమ్రఅతు అలా జౌజఆ)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (ర) కథనం ఇలా గలదు, ఒక కన్య ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వద్దకు వచ్చి, నా తండ్రి నాకు ఇష్టము లేకుండా నా వివాహంను నిశ్చయించాడని విన్నవించుకుంది. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నీకు ఇష్టమున్నచో ఆ యువకుడితో వివాహం చేసుకో, ఇష్టములేనిచో ఆ నిశ్చితార్థమును రద్దు చేసుకోగలవని సమాధానమిచ్చిరి.

(అబూ దావూద్, బాబ్ ఫిల్ బకర యుజవ్విజూఅ అబూఆ)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " మహిళలతో వాగ్వివాదము చేయువారు నా దృష్టిలో అసమర్థుడు, పిరికి పంద."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 387).

మరొక సందర్భములో వారు (అ) ఇట్లనిరి: "మహిళల నీచమైన పనులు గాకుండా వారి అలకలు, నిట్టూర్పులన్నింటి భరించడంలో పురుషులకు ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. పురుషులై ఉండి కూడ స్త్రీలతో గొడవపడు వారిని చూసినచో నాకు చాలా సిగ్గు వేస్తుంది. అల్లాహ్ తాలా మనలను పురుషులుగా సృష్టించాడు. ఇది అతడు మనకిచ్చిన ఒక గొప్ప వరం. అందుకు కృతజ్ఞత స్త్రీలతో మృదు మధురముగా, కోమలంగా వ్యవహరించడం."(సీరతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, సేకరణ, యాకూబ్ అలి ఇర్ఫాని (ర) పుట 400)

భార్యలతో సత్ప్రవర్తనగా వ్యవహరించుటకు తగిన ఇస్లాం యొక్క అందమైన, అరుధన బోధనలను కొన్నింటిని మాత్రమే మీకు ఉదాహరణగా పేర్కొనడం జరిగింది. అంతేగాకా మరే ఇతర ధర్మము తన ధర్మ గ్రంథము నుండి ఇలాంటి విలువలతో కూడిన బోధనలను ప్రవేశపెట్టలేదని మేము ఎంతో నమ్మకంగా చెప్పగలము. ముసల్మానుల తప్పుడు నడవడికను చూపిస్తూ ఇస్లాం ధర్మము మహిళలకు సమానత్వంను కల్పించడం లేదని ప్రచారం చేయడం ఇది చాలా అన్యాయం, దౌర్జన్యం. (సమాప్తం)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz